LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,153 | పేజీలు -12 | బుధవారం - 01 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## 400 కేజీల యురేనియం ఎత్తుకొచ్చేయండి?! : ట్రంప్



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.
- అదే జరిగితే, ట్రంప్ నిప్పుతో చెలగాటం ఆడినట్లే అవుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇరాన్ అణు కార్యక్రమాలు చేపట్టకూడదని ఆయన పలు మార్లు స్పష్టంగా చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అదే జరిగితే, ట్రంప్ నిప్పుతో చెలగాటం ఆడినట్లే అవుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. మిగతా 2లో

## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తాం




- రష్యాలోని అత్యంత కీలకమైన ఉస్ట్-లుగా చమురు ఎగుమతి టెర్మినల్‌పై ఉక్రెయిన్ మరోసారి డ్రోన్లతో విరుచుకుపడింది.
- గత వారం రోజుల్లో ఈ కేంద్రంపై దాడి జరగడం ఇది మూడోసారి.

రష్యాలోని అత్యంత కీలకమైన ఉస్ట్-లుగా చమురు ఎగుమతి మిగతా 2లో

## మోజ్తాబా ఖమేనీ లేఖ విడుదల



- ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ కీలక ప్రకటన విడుదల చేశారు. అమెరికా చేస్తున్న దురాక్రమణ ఖండించి ఇరాన్‌కు మద్దతుగా నిలిచినందుకు ఇరాక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ కీలక ప్రకటన విడుదల చేశారు. అమెరికా చేస్తున్న దురాక్రమణ ఖండించి ఇరాన్‌కు మద్దతుగా నిలిచినందుకు ఇరాక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో

## ఎస్సీ హోదాను కాదు.. కుల వ్యవస్థనే రద్దు చేయండి



- దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు.
- దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అసహనం వ్యక్తం చేశారు.
- న్యాయవ్యవస్థ, పార్లమెంట్, రాష్ట్రపతికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అసహనం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మిగతా 2లో

## రైతులను ఆదుకునేందుకు కనీస
# మద్దతు ధర చట్టం

- శాసనసభ్యుల క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు సభలో సీఎం రేవంత్ రెడ్డి
- విపక్ష సభ్యులు వచ్చే ఏడాదైనా క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచన
- మనిషన్నాక ఎంతో కొంత కళాపోషణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.
- తెలంగాణలో ఆహార కల్తీని అరికట్టేందుకు, కల్తీ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఈగల్ , హైడ్రా తరహాలో ఒక అత్యాధునిక మరియు అత్యంత కఠినమైన వ్యవస్థను తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఆహార భద్రతా చట్టాలను మరియు వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు.
- అధ్యయనం అనంతరం, పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ మాఫియాకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

**ఇక కల్తీ మాఫియా ఖేల్ ఖతం**

**ఎంతో కొంత కళా పోషణ ఉండాలి**

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**అక్రమ నిల్వలపై కఠిన చర్యలు..**

తెలంగాణలో ఆహార కల్తీని అరికట్టేందుకు, కల్తీ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఈగల్ , హైడ్రా తరహాలో ఒక అత్యాధునిక మరియు అత్యంత కఠినమైన వ్యవస్థను తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఆహార భద్రతా చట్టాలను మరియు మిగతా 2లో




## ఆందోళన చేయాల్సిన మేము చేతులు ముడుచుకోవాల్సి వస్తోంది



- సభలో ప్రజల సమస్యలు పక్కదారి పట్టించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు వాడుతూ బీజేపీ సభ్యులు గందరగోళం చేస్తున్నారని సీపీఐ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు.
- అసెంబ్లీ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు చేస్తూ పలు శాఖల పనితీరుపై చురకలు వేశారు.
- ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఆర్థికశాఖ వద్దకు రాగానే పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సభలో ప్రజల సమస్యలు పక్కదారి పట్టించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు వాడుతూ బీజేపీ సభ్యులు గందరగోళం చేస్తున్నారని సీపీఐ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు.
మిగతా 2లో

## అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా
# విచారణకు సిద్ధమా

**సిట్టింగ్ జడ్జితో ఓకే: హరీశ్**

- సీబీసీఐడీ, హౌస్ కమిటీ వద్దు: హరీశ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు, బావమరిదితోపాటు తన సోదరుడు, బావమరిది, కుటుంబ సభ్యులపై సీబీసీఐడీ, హౌస్ కమిటీతో కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రకటించారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు, బావమరిదితోపాటు తన సోదరుడు, బావమరిది, కుటుంబ సభ్యులపై సీబీసీఐడీ, హౌస్ కమిటీతో కాకుండా మిగతా 2లో

## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములపై మోదీ ధ్వజం




- అధికారం దక్కితే జేబులు నింపుకోవడమే
- ఈసారి కేరళలో ఎన్డీఏ విజయం తథ్యం
- యువత, మహిళలు, రైతులు ఆదరిస్తున్నారు
- పాలక్కాడ్ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగం

సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కేరళను విచ్చలవిడిగా లూటీ చేశాయని ప్రధాని నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. "రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అసలైన ఎ-టీమ్. అంతే తప్ప మిగతా 2లో

## జీవో నం.317 ద్వారా వేలాది మంది
# ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు

**మీరు పదే పదే నొక్కి చెప్పారు.. గుర్తుందనే అనుకుంటున్నా**

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు.
- '2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. '2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మిగతా 2లో

## బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా?




- కేటీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు
- అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి పోవడం లేదన్నారు.
- కేవలం హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారని కేంద్ర హోంశాఖ మిగతా 2లో

## భూ కబ్జా.. పొంగులేటి శ్రీనివాస్, హర్షా రెడ్డిపై
# గవర్నర్‌కు ఫిర్యాదు

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాల పర్వం కొనసాగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.
- రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఆయన పర్యటించారు.
- వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబానికి చెందిన 27 ఎకరాల భూమిపై మంత్రి పొంగులేటి కన్ను పడిందని కేటీఆర్ ఆరోపించారు.
- సుమారు రూ. 1,400 కోట్ల విలువ చేసే ఈ భూమిని దక్కించుకోవడానికి జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని మండిపడ్డారు.
- భూమి ఇవ్వకపోతే సజీవంగా పాతిపెడతామని బాధితులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- బాధితులకు రక్షణ కల్పించిన నిజాయతీ గల పోలీస్ అధికారి అజీబుల్లా ఖాన్‌ను మరుసటి రోజే బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు.

**కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారు: కేటీఆర్**

**గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ బృందం..**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాల పర్వం కొనసాగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఈరోజు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయి



- బీఆర్ఎస్ హయాంలోనే దోపిడీ
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు.
- గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మిగతా 2లో

## 400 కేజీల యురేనియం ఎత్తుకొచ్చేయండి?! : ట్రంప్

ఇరాన్ అణు కార్యక్రమాలు చేపట్టకూడదని ఆయన పలు మార్లు స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు ఆ దిశగా ఆయన ప్రయత్నాలు మరింత వేగవంతం చేస్తున్నారు.తాజా సమాచారం ప్రకారం, ఇరాన్‌లోని 450 కిలోలకుపైగా యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా సైనిక చర్యను పరిశీలిస్తున్నారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే, అమెరికా సైనికులు ఇరాన్ భూభాగంలోకి ప్రవేశించి అత్యంత ప్రమాదకరమైన ఆపరేషన్‌ను నిర్వహించాల్సి ఉంటుంది.ట్రంప్ ప్రభుత్వం ఉన్నత స్థాయి చర్చల్లో, ఇరాన్‌లో ఉన్న 453.5 కిలోల యురేనియంను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా సైనిక దళాలను పంపే యోచనలో ఉందని తెలుస్తోంది. ఈ నిర్ణయం తీసుకుంటే, అమెరికా సైనికులు ఇరాన్‌లో కొన్ని రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉండాల్సి రావచ్చు.

## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తాం

టెర్మినల్‌పై ఉక్రెయిన్ మరోసారి డ్రోన్లతో విరుచుకుపడింది. గత వారం రోజుల్లో ఈ కేంద్రంపై దాడి జరగడం ఇది మూడోసారి. అర్ధరాత్రి జరిగిన ఈ మెరుపు దాడిలో టెర్మినల్ వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ పరిణామం రష్యా చమురు ఎగుమతులకు కోలుకోలేని దెబ్బ తీసింది.ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్పందిస్తూ.. ఉస్ట్-లుగా టెర్మినల్ ఎగుమతి సామర్థ్యంలో దాదాపు 60% ప్రస్తుతం దెబ్బతిన్నట్లు ప్రకటించారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉక్రెయిన్ రాత్రికి రాత్రే సుమారు 345 డ్రోన్లను రష్యాపైకి ప్రయోగించింది.అంతర్జాతీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా చమురు రంగానికి ఎదురైన అత్యంత తీవ్రమైన ముప్పు ఇదే. రష్యా ఎగుమతి సామర్థ్యంలో ప్రస్తుతం సుమారు '40%' నిలిచిపోవడంతో రష్యా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.కాగా, రష్యా తమ ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, తాము కూడా రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తామని జెలెన్ స్కీ చెప్పారు. ఈ దాడులకు ప్రతీకారంగా రష్యా కూడా ఉక్రెయిన్‌పై భీకర దాడులు ప్రారంభించింది. సుమారు 400 మిసైళ్లు, డ్రోన్లతో ఉక్రెయిన్‌లోని ఖార్కివ్, ఒడెస్సా ప్రాంతాల్లోని విద్యుత్ కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసింది.

## మొజ్తాబా ఖమేనీ లేఖ విడుదల

ఈ మేరకు ఆయన పేరుతో ఒక లేఖ విడుదల చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ బ్రతికి ఉన్నారో లేదో తెలియదు అని అన్నారు. అమెరికా జరిపిన దాడిలో ఆయన తీవ్రంగా గాయపడి ఉండవచ్చు అని తెలిపారు. ఈ నేపథ్యంలో మొజ్తాబా ఖమేనీ ఇరాక్‌కు ధన్యవాదాలు తెలుపుతూ లేఖ విడుదల చేశారు.ఆ లేఖలో " అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధంలో మా దేశానికి మద్దతుగా నిలిచిన ఇరాక్ మత గురువు గ్రాండ్ అయతుల్లా అలీ సిస్తానీకి, అలాగే ఇరాక్ ప్రజలకు ధన్యవాదాలు". అని లేఖలో పేర్కొన్నారు. ఇరాన్‌పై జరుగుతున్న దురాక్రమణను వ్యతిరేకిస్తూ ఇరాక్ స్పష్టమైన స్టాండ్ తీసుకోవడాన్ని అభినందించారు.కాగా ఆయతుల్లా ఖమేనీ మరణం తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ మూడవ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుంచి నేటి వరకూ మొజ్తబా ఖమేనీ ఇప్పటివరకు బహిరంగంగా కనిపించలేదు. ఆయన కేవలం కొన్ని రాతపూర్వక ప్రకటనలు మాత్రమే విడుదల చేశారు. గతంలో జరిగిన వైమానిక దాడిలో ఆయన గాయపడ్డారని, ప్రస్తుతం కోలుకుంటున్నారని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది.

## ఎస్సీ హోదాను కాదు.. కుల వ్యవస్థనే రద్దు చేయండి

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... న్యాయవ్యవస్థ, పార్లమెంట్, రాష్ట్రపతికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.1950లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగానే సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిందని, అయితే ఆ ఉత్తర్వులే రాజ్యాంగ విరుద్ధమని మంద కృష్ణ విమర్శించారు. అవి వివక్షతో కూడుకున్నవని, దళితుల హక్కులను కాలరాసేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కుల వ్యవస్థ వల్ల అత్యంత దారుణంగా నష్టపోయింది దళితులేనని, పశువుల కంటే హీనంగా చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొనే సామాజిక వివక్ష పోదని, అందుకే ఎస్సీ హోదా కొనసాగించాలని కోరారు.దేశంలోని కుల వ్యవస్థలో బ్రాహ్మణేతర వర్గాలన్నీ బాధితులేనని మంద కృష్ణ పేర్కొన్నారు. "ఈ వ్యవస్థలో ఏ రెండు కులాల మధ్య సామాజిక సామరస్యం లేదు. కానీ అన్ని కులాల మీద ఆధిపత్యం చెలాయిస్తూ, గౌరవం పొందుతున్నది మాత్రం బ్రాహ్మణ వ్యవస్థే" అని ఆయన ఆరోపించారు. అసమానతలను కోరుకునే వారే కుల వ్యవస్థ ఉండాలని కోరుకుంటారని, సమానత్వాన్ని కాంక్షించే వారు కుల నిర్మూలన కోసం పోరాడతారని తెలిపారు.కుల వ్యవస్థ రద్దుపై ఏ రాజకీయ పార్టీకి ఏ విధమైన అభిప్రాయం ఉందో బహిరంగంగా వెల్లడించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. అంటరానితనం ఏ వ్యవస్థ నుంచి పుట్టిందో పార్టీలు స్పష్టం చేయాలన్నారు. కుల వ్యవస్థను రద్దు చేసేందుకు ఏ పార్టీ లేదా సంస్థ ముందుకు వచ్చినా, ఎమ్మార్పీఎస్ తరపున వారికి అండగా నిలబడతామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఉందని, దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.దళితులు క్రిస్టియన్?గా మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.

## ఆందోళన చేయాల్సిన మేము చేతులు ముడుచుకోవాల్సి వస్తోంది

అసెంబ్లీ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు చేస్తూ పలు శాఖల పనితీరుపై చురకలు వేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఆర్థికశాఖ వద్దకు రాగానే పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో నిధులు ఎక్కువ వస్తున్నాయనే ప్రచారం సరికాదని, ముగ్గురు మంత్రులకే వస్తున్నట్లు ఉందని, తన నియోజకవర్గానికి ఏమాత్రం నిధులు రావడం లేదని, అభివృద్ధి జరగడం లేదని ప్రజలు ఎక్కడికక్కడే నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్?పార్టీతో పొత్తు ఉండటంతో గట్టిగా ప్రశ్నించలేకపోతున్నామని, ఆందోళన చేయాల్సిన తాము చేతులు ముడుచుకుని ఉండాల్సి వస్తోందన్నారు. అసమర్థ నాయకులుగా విమర్శలు వస్తున్నాయని, ప్రజలకు వద్దకు వెళ్లాలంటే వెనకడుగు వేయాల్సి వస్తోందన్నారు.మంత్రులు మధ్య సమన్వయం లేదని, ఒకరి ప్రతిపాదనలు పంపితే మరో మంత్రి పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాను రెండున్నర ఏళ్లుగా మంత్రులు చుట్టూ తిరిగి ఆలసిపోతున్నామని, పనులు కావడం లేదన్నారు. రాష్ట్రంలో వైద్య రంగం నిర్లక్ష్యానికి గురైతుందని, ప్రాథమిక కేంద్రాల్లో వైద్యులు, నర్సులు, మందులు అందుబాటులో లేవని, పేదలు కార్పరేట్?ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో లక్ష రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. అదే విధంగా విద్య రంగం పరిస్థితి ఏమాత్రం బాగా లేదని, సరిపడ పాఠశాలలు లేవని, విద్యార్థులు లేని చోట స్కూళ్లు ఉండటంతో ఉన్నచోట లేకపోవడం బాధకరమన్నారు. సింగరేణి ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని, పెండింగ్?పెట్టడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో మంది పదవి విరమణ చేస్తే ఇప్పటివరకు వారికి రావాల్సి బెనిఫిట్?చెల్లించకపోవడం ఆత్మహత్యకు పాల్పడుతున్నరని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా?

సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి పోవడం లేదన్నారు. కేవలం హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితమయ్యారని చెప్పారు. బీజేపీ కార్యాలయంలో మీడియాతో సంజయ్ ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ... 'కేటీఆర్ అతిపెద్ద అవినీతిపరుడు. బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా? కేటీఆర్ సంగతి తెలిసినా రేవంత్ ఎందుకు కాపాడుతున్నారు? కేటీఆర్, రేవంత్ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటి'అని నిలదీశారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయి. హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా ఇస్తున్నారు. రేవంత్‌కు కాళేశ్వరం, హరీశ్‌పై ఉన్నంత పగ కేటీఆర్‌పై లేదు. ఎందుకంటే ఫార్ములా--ఈ కేసు, డ్రగ్స్, ఫాంహౌజ్ కేసులపై మాట్లాడటం లేదు. కేటీఆర్, కవిత మధ్య సంధి కుదుర్చేందుకు రేవంత్ యత్?నస్తున్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని రేవంత్ భావిస్తున్నారు'అని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రేవంత్ డబ్బులు సమకూరుస్తున్నారని, కర్ణాటక నుంచి డబ్బులు వెళ్లడం లేదని పేర్కొన్నారు.

## రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయి

బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు. గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మౌనం బలహీనత కాదని, పస లేని ఆరోపణలతో బీఆర్ఎస్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పినట్లు తెలిసింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బండారం బయటపడుతుందనే కొత్వాల్‌గూడ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశాన్ని తెరమీదకు తెచ్చిన తీరును కాంగ్రెస్ ఎమ్మెల్యేల వద్ద మంత్రి ప్రస్తావించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ హయాంలోనే 2022-23లో బుద్వేల్‌లో 100 ఎకరాల భూమిని హెచ్ఎండీఏ వేలం వేసిందని, ఆ వంద ఎకరాలను లేఅవుట్ చేసేందుకు ఎన్‌సీసీ కంపెనీకి హెచ్ఎండీఏ పనులు అప్పగించిందని తెలిపారు. ఎన్‌సీసీ కంపెనీ లేఅవుట్ వేసే సమయంలో పెద్ద పెద్ద బండరాళ్లను తొలగించి కొత్వాల్‌గూడలో డంప్ చేసిందని, వృథాగా పడి ఉన్న వాటిని హెచ్ఎండీఏ ద్వారా క్రషింగ్ చేసేందుకు తిరుమల మెటల్ ఇండస్ట్రీ అనుమతి పొందినట్లు పొంగులేటి ప్రస్తావించారని తెలిసింది. ఆ సంస్థ క్రషింగ్ చేసిన మెటీరియల్‌ను రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ రోడ్డు పనులకు వినియోగించేదని, ఇందుకోసం రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయని పేర్కొన్నట్లు తెలిసింది. రాయల్టీ కింద 2025 డిసెంబరు 18న రూ.1.52 కోట్లు, మరోసారి రూ.1.22 కోట్లు గనుల శాఖకు చెల్లించినట్లు రాఘవ సంస్థ ప్రతినిధులు ఇచ్చిన వివరాలను కూడా పొంగులేటి కాంగ్రెస్ సభ్యులకు వివరించారని, ఈ విషయంలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలాంటి సంబంధం లేదని, విద్యుత్తు బిల్లులు, ఇతర అనుమతులు తిరుమల క్రషర్స్ పేరుతో ఉన్నాయని చెప్పినట్లు సమాచారం.

# రైతులను ఆదుకునేందుకు కనీస మద్దతు ధర చట్టం..

వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు. అధ్యయనం అనంతరం, పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ మాఫియాకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈగల్, హైడ్రా తరహాలోనే ఈ కొత్త వ్యవస్థకు కూడా విస్తృత అధికారాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పించనున్నట్లు సమాచారం.రైతుల సమస్యలపైనా సీఎం స్పందించారు. పంటలకు ధర నిర్ణయించే అవకాశం రైతులకు లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. రైతుల అవసరాలను ఆసరగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఈ దళారీ వ్యవస్థకు చరమగీతం పాడి, రైతులకు సరైన న్యాయం చేసేందుకే తాము కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకువచ్చామని గుర్తు చేశారు. ఈ చట్టం రైతు హక్కులను కాపాడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ ఉంచడంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే పెద్ద నేరమని ఆయన వ్యాఖ్యానించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే అక్రమ నిల్వదారులను వదిలిపెట్టబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.మనిషన్నాక ఎంతో కొంత కళాపోషణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రెండు రోజులపాటు నిర్వహించిన శాసన సభ్యుల క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు సభ రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... చాలామంది ప్రజా ప్రతినిధులు తమలో ఉన్న ప్రతిభను మర్చిపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో శాసనసభ్యులకు క్రీడా పోటీలు నిర్వహించే వారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ సంప్రదాయాన్ని కొనసాగించలేదన్నారు. శాసనసభ్యుల క్రీడా పోటీలను కొందరు రాజకీయం చేసి బహిష్కరించారని, కనీసం వచ్చే సంవత్సరమైనా పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాల వైపు వెళ్తూ.. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పలువురు శాసన సభ్యులు, కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. విజేతలు వీరే.. : క్రికెట్‌లో మంత్రి శ్రీహరి జట్టు విజయం సాధించగా.. బ్యాడ్మింటన్‌లో రాందాస్ నాయక్, ఆదినారాయణ జోడి విజయం సాధించింది. టేబుల్ టెన్నిస్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపొందారు. పవర్ లిఫ్టింగ్ 63 కేజీల విభాగంలో శంకర్ నాయక్, 93 కేజీల విభాగంలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, 105 కేజీల విభాగంలో అనిరుధ్ రెడ్డి విజయం సాధించారు. శాసనసభ్యుల కోసం రవీంద్ర భారతిలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అట్టహాసంగా జరిగాయి. దుర్యోధనుడి వేషధారణలో మంత్రి వాకిటి శ్రీహరి పలికిన డైలాగులు, గంభీరమైన నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కట్టప్ప పాత్రలో శంకర్ నాయక్ ఒదిగిపోగా, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు గిరిజన సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గిరిజన పాటలకు హుషారుగా డ్యాన్స్ చేయగా.. రామచంద్రనాయక్ తనదైన స్టెప్పులు వేశారు.'రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన మైనింగ్ లావాదేవీలపై సమగ్ర విచారణను సీబీసీఐడీకి అప్పగిస్తూ ఆదేశాలిచ్చాం. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీబీసీఐడీ విచారణ సక్రమంగా జరగదనే అనుమానం వారికి (ప్రతిపక్షం) ఉంటే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీబీఐ విచారణ కావాలా? సీబీఐ విచారణ కావాలని వారిని అడగమనండి. అడిగితే వేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మైనింగ్ అక్రమాలపై సభాసంఘం వేయాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలోని పోడియం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆదివారం సైతం ఆందోళనకు దిగిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ తీరును తూర్పారపట్టారు. సభలో బీఆర్ఎస్ పప్పులు ఉడకవని... వారి మంత్రాలకు చింతకాయలు రాలవని ధ్వజమెత్తారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన వారు గానీ, తన కుటుంబంగానీ ఏమైనా అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం ఉంటే సీబీసీఐడీకి ఆధారాలు సమర్పించాలని అన్ని పార్టీల సభ్యులకు సీఎం సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సంబంధించిన మైనింగ్ లావాదేవీల్లో అక్రమాలు చేసినట్లు ఆధారాలున్నా సీబీసీఐడీకి ఇవ్వాలని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన మైనింగ్ లావాదేవీలపైనా విచారణ జరుపుతామని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు సీబీసీఐడీకి సహకరించాలన్నారు. హరీశ్‌రావు కారణంగా ఇరుకునపడ్డానని కేటీఆర్ ఆగ్రహంగా ఉన్నారంటూ చురకలంటించారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్ విషయంలో 2025లో వాస్తవ పరిస్థితులు తెలుసుకొని మైనింగ్ శాఖ పన్నులు రాబట్టుకుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకున్నాం. ఇంత పారదర్శకంగా మేం తీసుకున్న చర్యలను అభినందిస్తే మా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేసేవారు. మా ప్రభుత్వం ఇచ్చిన నోటీసు తీసుకొచ్చి వాళ్లేదో కనిపెట్టినట్లు మాట్లాడుతున్నారు. దానిపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల ప్రభుత్వంలో మూడు సభాసంఘాలు వేసి బ్లాక్‌మెయిల్ చేసి ఆస్తులు గుంజుకున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ లబ్ధి పొందారు. వారిలా హౌస్ కమిటీ వేసి రాజకీయ లబ్ధి పొందాలని మేం చూడలేదు. హౌస్ కమిటీ వేసినా నివేదికను మళ్లీ ఏదో ఒక ప్రభుత్వ విచారణ సంస్థకు ఇవ్వాల్సిందే. అందుకే మేం నేరుగా సీబీసీఐడీ విచారణకు ఆదేశించాం'అని సీఎం రేవంత్ చెప్పారు. 'తెలంగాణ సాధిస్తే దళితుడిని సీఎం చేస్తానని నాడు కేసీఆర్ చెబితే ప్రజలు నమ్మి ఓట్లేశారు. కానీ దళితులకు సీఎం పదవి చేతకాదు.. దొర మాత్రమే సీఎం కావాలని దళితులను నట్టేట ముంచాడు. 2018 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక కేవలం కొప్పుల ఈశ్వర్‌కు మంత్రి పదవి ఇచ్చాడు. విద్యావంతుడైన భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేతను చేస్తే సంవత్సరం తిరగకముందే ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయినా సహనం కోల్పోకుండా ఆయన పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. అలాంటి ఆయన్ను డిప్యూటీ సీఎంగా, ఆర్థిక మంత్రిగా చేస్తే దాన్ని కూడా సహించట్లేదు. దొరలు మాత్రమే పాలించే తెలంగాణలో దళితుడు బడ్జెట్ ప్రవేశపెడతాడా అని ఉప ముఖ్యమంత్రిని అవమానించేలా వ్యవహరిస్తున్నారు. దళితులపై ప్రేమ కాదు.. కనీసం మానవత్వం కూడా చూపట్లేదు'అని సీఎం రేవంత్ మండిపడ్డారు.

## భూ కబ్జా.. పొంగులేటి శ్రీనివాస్, హర్షా రెడ్డిపై గవర్నర్‌కు ఫిర్యాదు

నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబానికి చెందిన 27 ఎకరాల భూమిపై మంత్రి పొంగులేటి కన్ను పడిందని కేటీఆర్ ఆరోపించారు. సుమారు రూ. 1,400 కోట్ల విలువ చేసే ఈ భూమిని దక్కించుకోవడానికి జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని మండిపడ్డారు. భూమి ఇవ్వకపోతే సజీవంగా పాతిపెడతామని బాధితులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించిన నిజాయతీ గల పోలీస్ అధికారి అజీబుల్లా ఖాన్‌ను మరుసటి రోజే బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. నిజాం కాలం నాటి భూములను కూడా ఈ జాబితాలోకి చేర్చి, రైతులను భయాందోళనలకు గురిచేసి, భూములు గుంజుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు త్వరలోనే గవర్నర్‌ను కలుస్తామని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్, భూ కుంభకోణాలపై కేవలం సీబీసీఐడీ విచారణ సరిపోదని, వెంటనే సభా సంఘాన్ని (హౌస్ కమిటీ) వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని... పొంగులేటి తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీబీసీఐడీ విచారణ పేరుతో మంత్రిని కాపాడే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు.ఇదే సమయంలో పోలీసులకు కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. "పాలకుల ఒత్తిడికి లొంగి అక్రమాలకు సహకరిస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు" అని హెచ్చరించారు. అక్రమాలకు అండగా నిలవవద్దని, ప్రజల పక్షాన ఉండాలని పోలీసులను కోరారు. బాధితుల పేర్లు బయటపెట్టకుండా బీఆర్ఎస్ లీగల్ సెల్ ద్వారా వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ పర్యటనలో కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు.రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని ఆ భూ యజమానుల ఇంటికి వెళ్లి మంత్రి, మంత్రి కుమారుడు హర్ష బెదిరించారని ఆరోపించారు. వట్టినాగులపల్లిలో పొంగులేటి కుమారుడు కబ్జాకు యత్నించారని ఆరోపణలు ఉన్న భూమిని ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూ యజమానులతో కలిసి మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఈ భూమిని తన సొంతం చేసుకునేందుకు మంత్రి స్వయంగా బెదిరించడంతో పాటు అధికారుల ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. 60 ఏళ్ల నుంచి ఈ భూమి సతీశ్ షా పేరు మీద ఉందన్నారు.నేనే రాజు.. నేనే మంత్రి.. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు లేవు అనేలా ప్రవర్తిస్తున్నారని, పొంగులేటి భూకబ్జాలపై వద్దకు గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. త్వరలో మరిన్ని కుంభకోణాలను బయటపెడతామని తెలిపారు. మా రాజ్యం మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని ఎవరి భూములైనా లాక్కుంటాం.. మాట వినకపోతే బెదిరిస్తామనే విధంగా గూండా రాజ్యం నడుస్తోందన్నారు. వట్టినాగుల పల్లి భూమి బాధితులు సతీశ్, పల్లవికి సంపూర్ణంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి వ్యవహారం ఈ ఒక్క భూమితో ఆగలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి మధ్య ఉన్న వ్యాపార అనుబంధాన్ని అడ్డుపెట్టుకుని ఈ దురాగతాలు జరుగుతున్నాయన్నారు. వట్టినాగులపల్లి ఘటనపై పోలీసులు వద్ద ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రపతి పతకం అందుకున్న నిజాయితీ గల పోలీస్ అధికారి హబీబుల్లాను బదిలీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో ఉన్న 20 లక్షల ఎకరాల భూమిని కోటి ఎకరాలకు పెంచి, నిషిద్ధ జాబితా పేరుతో ప్రజలను బెదిరిస్తూ 50 శాతం భూమి వాటా డిమాండ్ చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి అన్యాయాలకు గురైన బాధితులు ఎవరైనా ఉంటే తెలంగాణ భవన్‌కు వచ్చి వివరాలు ఇవ్వాలని, వారికి పార్టీ పరంగా, న్యాయపరంగా అండగా ఉంటామని తెలిపారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వట్టివాగులపల్లిలో పర్యటిస్తోంది. భూ బాధితులతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు సమావేశమయ్యారు. ఈ క్రమంలో బాధితులు.. మంత్రి పొంగులేటి కుమారుడిపై భూ కబ్జా ఆరోపణలు చేశారు. దీంతో, కబ్జాకు గురైన భూములను బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. కాగా, రాఘవా కన్‌స్ట్రక్షన్స్ కబ్జాకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా విచారణకు సిద్ధమా

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రకటించారు. సీఎం సోదరుల టీడీఆర్ కుంభకోణం, బావమరిది అమృత్ కుంభకోణంతోపాటు ఇతర అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు. తాను చేసిన సవాల్‌పై తోక ముడిచి పారిపోకుండా, చెంచాలతో తిట్టించకుండా సీఎం రేవంత్‌రెడ్డి దమ్ముంటే స్పందించాలన్నారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నడుమ రాష్ట్రంలో భూముల సెటిల్‌మెంట్‌తోపాటు అనేక కుంభకోణాల్లో వాటాలు ఉన్నాయని ఆరోపించారు. మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీ సభా సంఘం ఏర్పాటు చేసే దమ్ము సీఎంకు లేదని విమర్శించారు. మంత్రి పొంగులేటి అక్రమాలు బయటపడటంతో అసెంబ్లీ వేదికగా తనపై బురదచల్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టి సెటిల్‌మెంట్‌కు వచ్చిన వారికి క్లియర్ చేస్తున్నారు. సెటిల్‌మెంట్లకు ముందుకు రాని వారిని బెదిరిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ కుంభకోణాలను త్వరలో ఆధారాలతో సహ బయట పెడతాం. సీఎం, మంత్రి కుంభకోణాలపై విచారణ చేసేంత వరకు బీఆర్ఎస్ వదిలిపెట్టదు'అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. సొంత ప్రయోజనాల కోసం మంత్రి పొంగులేటి తాను ఎన్నడూ ఫోన్ చేయలేదని.. గృహలక్ష్మి పథకం బిల్లుల విడుదల కోసం ఒకట్రెండు సార్లు మంత్రితో ఫోన్లో మాట్లాడినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. 'సీబీసీఐడీ సీఎం రేవంత్‌రెడ్డి జేబు సంస్థ. మైనింగ్ అక్రమాలపై నిష్పాక్షిక విచారణ కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి లేదా మంత్రివర్గం నుంచి ఆయన్ను బర్తరఫ్ చేయాలి. సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి నడుమ ఫెవికాల్ బంధం ఉండటం వల్లే కొడంగల్, నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ టెండర్ అప్పగించడంతోపాటు మూసీ సుందరీకరణ ప్రాజెక్టు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి ఇస్తున్నారు. మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారం బయటపడటంతో ఆత్మరక్షణలో పడిపోయిన రేవంత్‌రెడ్డి.. దృష్టి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. అసెంబ్లీలో మాకు మైకు ఇవ్వకుండా హౌస్ కమిటీ వేయాలనే మా డిమాండ్‌పై దళితులంటూ రాజకీయం చేస్తున్నాడు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపైనా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడిని ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావిస్తున్నాం.

## జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు

ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఈ హామీని నొక్కి చెప్పారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు.వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని లేఖలో కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థ ఉండదని కలలుగంటే రాష్ట్రం వచ్చాక అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపించాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.రాష్ట్రం ఏర్పడ్డాక కొన్ని శాఖల్లో పర్మినెంట్ ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా మారారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో మార్పు తేలేకపోయినందుకు మీ సోదరిగా శిరస్సు వంచి క్షమాపణ కోరుతున్నానన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను కూడా ఉన్నానని ఆ పాపంలో తనకు కూడా భాగస్వామ్యం ఉంటుందని అందువల్ల క్షమాపణలు కోరుతున్నానని చెప్పారు. ఇవాళ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో పాల్గొని మాట్లాడిన కవిత.. తమ సమస్యలను బీఆర్ఎస్ పట్టించుకోకపోవడం వల్లే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిక్లేర్ చేసి మరీ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు.కేసీఆర్ పాలనలో ధర్నాచౌక్ ఎత్తివేస్తే మేము వచ్చాక ధర్నా చౌక్ వద్ద అనుమతి ఇస్తామని కాంగ్రెస్ చెబితే ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచిస్తున్నారని అనుకున్నాం. కానీ ధర్నాచౌక్ ఇస్తాం మీ ఇష్టం ఉన్నన్నాళ్లు ధర్నాలు చేసి చావండి మేము మాత్రం స్పందించం అన్నట్లు కాంగ్రెస్ వ్యహరిస్తోందని ధ్వజమెత్తారు. నాడు ధర్నా చౌక్ లేకపోతే ఇప్పుడు ధర్నా చౌక్ ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పోరాటం చేస్తుంటే ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మిలియన్ మార్చ్ తరహాలో హైదరాబాద్ వీధుల్లో మార్చ్ చేసేందుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రణాళిక చేయాలన్నారు. అలా చేస్తే ప్రభుత్వం దిగి వచ్చి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వక తప్పదన్నారు. 9 ఏజెన్సీలకు ఔట్ సోర్సింగ్ లాభాలు వెళ్తోందని ఆరోపించారు.

## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములపై మోదీ ధ్వజం

ఎవరికీ బి-టీమ్ కాదు" అని తేల్చిచెప్పారు. ఆదివారం కేరళలోని పాలక్కాడ్‌లో ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని తేల్చిచెప్పారు. కేరళ ప్రజల మద్దతు, ఆశీస్సులతో ఎన్డీయే ప్రభుత్వం రాబోతోందని అన్నారు.కేరళకు సేవ చేసే అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రాగానే 'మోదీ గ్యారంటీ'ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఈసారి భిన్నమైన వాతావరణం కనిపిస్తోందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. సమాజంలో వేర్వేరు వర్గాల నుంచి ఎన్డీయేకు ఆదరణ పెరుగుతోందన్నారు. కేరళ యువత, మహిళలు, రైతన్నలు బీజేపీ కూటమిని ఎంతగానో అభిమానిస్తున్నారని వెల్లడించారు.కేరళను ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ విపరీతంగా లూటీ చేశాయని మోదీ మండిపడ్డారు. "రాష్ట్రంలో ఆ రెండు కూటముల మధ్య అవగాహన ఉంది. ఒకరి తర్వాత ఒకరు అధికారంలోకి వచ్చి, జేబులు నింపుకొనేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనివల్ల కేరళ ఆర్థికంగా నష్టపోయింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆ అక్రమాలు బయటకు వస్తాయని బెదిరిపోతున్నాయి. మేం గెలిచాక ఆ కుంభకోణాలపై దర్యాప్తు జరిపిస్తాం" అని ప్రకటించారు.పదేళ్ల ఎల్‌డీఎఫ్ పాలనలో కేరళ రుణ భారం మూడు రెట్లు పెరిగి రూ.5 లక్షల కోట్లు దాటేసిందని మోదీ చెప్పారు. "ఈ సొమ్మంతా ఎక్కడికి వెళ్లిందో చెప్పాలంటూ ప్రజలు నిలదీస్తున్నారు. అది ఎల్‌డీఎఫ్ నేతల జేబుల్లోకే వెళ్లింది. మేం రాగానే ఆ సొమ్మంతా కక్కించి రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తాం. కేరళ ప్రగతి కోసం కేంద్రం భారీగా నిధులిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాల కంటే రాష్ట్రానికి మేమే ఎక్కు నిధులు విడుదల చేశాం" అని చెప్పారు. "మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఆర్థిక సమగ్రత, ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణంపై దృష్టి పెట్టాం.చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి పార్లమెంట్‌లో 'నారీశక్తి వందన్ అధినియమ్ చట్టం' తెచ్చాం. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలేమో అత్యాచారం కేసుల్లో దోషులుగా తేలుతున్నారు" అని మండిపడ్డారు. పశ్చిమాసియా పరిణామాలపై కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మోదీ దుయ్యబట్టారు. దానివల్ల గల్ఫ్ దేశాల్లోని భారతీయుల ప్రాణాలకు ముప్పుందన్నారు. కేరళలోని త్రిసూర్‌లో మోదీ ఆదివారం భారీ రోడ్ షో నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు, కాషాయం రంగు తలపాగా ధరించి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. పాలక్కాడ్ సభలో మోదీ కేరళ సంప్రదాయ డోలు వాద్యం 'చెండా'పై దరువేశారు. దాంతో సభికులు హర్షధ్వానాలు వెలిబుచ్చారు. హెలిప్యాడ్ నుంచి సభావేదిక దాకా జనం రోడ్డుకు ఇరువైపులా నిల్చొని మోదీకి స్వాగతం పలికారు. వేదికపై చెండాను వాయించడానికి ఆయన కర్రలు చేతుల్లోకి తీసుకోగానే ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఆయన అర నిమిషం పాటు కొన్ని బీట్లు వాయించి అలరించారు. సభలో ఇద్దరు చిన్నారులు పెయింటింగ్‌లను పట్టు కొని ఉండటం గమనించిన మోదీ, వా టిపై వాళ్ల పేర్లు, చిరునామా రాయాలని వారికి సూచించారు. వారికి తాను ప్రత్యు త్తరం పంపుతానన్నారు. ఆ పెయింటింగులను తీసుకో వాలని తన భద్రతా సిబ్బందికి సూచించారు. సభలో మైక్‌కు సంబంధించిన పరికరం నుంచి పొగలు రావడం కాసేపు కలకలం సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, ఇంధన సంక్షోభాల వంటి క్లిష్ట పరిస్థితులను 140 కోట్ల మంది భారతీయుల సమష్టి సహకారంతో దేశం దీటుగా ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## 131 డివిజన్ వాజపేయి నగర్ నివాసి ప్రభాకర్ మాతృమూర్తి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ,

వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్ మార్చి 31( లోకల్ గైడ్ ప్రతినిధి)131 డివిజన్ వాజపేయి నగర్ నివాసి ప్రభాకర్ మాతృమూర్తి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాలిగం రాకేష్ఈ దుఃఖ సమయంలో వారికి ధైర్యం చెప్పి, ఖర్చుల నిమిత్తం నా వంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయం అందజేయడం చాలా మంచిగా అనిపించిందని అన్నారు ఈ కార్యక్రమం లో శంకర్,శ్రీను,రాము పాల్గొని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు సదా మీ సేవలో ఉంటానని జాలిగం రాకేష్ బిఆర్ఎస్ నాయకుడు కుత్బుల్లాపూర్ డిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ తెలిపారు

## రోడ్డు మీద హీరోలా కాదు బాధ్యతగల పౌరుడిలా నడవండి.

నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మార్చి 31. (లోకల్ గైడ్)అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు స్వయంగా ముందుండి పాల్గొని ప్రజలు , వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటివేనని తెలిపారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, వాహన పత్రాలు లేని వారు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.మంగళవారం మొత్తం 25 వాహనాలను సీజ్ చేయడం జరిగింది అలాగే కొన్ని వాహనాలకు జరిమానాలు విధించడం జరిగింది. నియమాలు ఉల్లంఘించిన వారికి చలానాలు విధించడంతో పాటు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ల విషయంలో వారి తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.మరొకసారి ఇలా దొరికితే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సైదులు హెచ్చరించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించి ప్రతి వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, వాహన పత్రాలు ఎల్లప్పుడూ సక్రమంగా కలిగి ఉండాలని తెలిపారు.

## దేవరకోట ఆలయ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం అభివృద్ధిపై దృష్టి



నిర్మల్ జిల్లా ప్రతినిధి.మార్చి 31.(లోకల్ గైడ్) దేవరకోటలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన కమిటీ బాధ్యతల స్వీకారం ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి దిశగా కీలకంగా భావిస్తున్న ఈ కమిటీ నియామకానికి సంబంధించి ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరిరావు సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్గా అమెడ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే రాజేందర్, అనిత, కృష్ణవేణి, భీమేష్, గంగాధర్ డైరెక్టర్లుగా నియమితులై తమ బాధ్యతలను చేపట్టారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొని కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ, దేవరకోట ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాల అభివృద్ధి, పూజా కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత పాటించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు.అలాగే ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ఆలయ అభివృద్ధి కూడా సమాంతరంగా జరగాలని తెలిపారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు కూడా ఆలయ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భక్తులకు సౌకర్యాలు పెంచడంతో పాటు, ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమం దేవరకోట ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చింది. స్థానిక భక్తులు కొత్త కమిటీపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి. మార్చ్ 31 (లోకల్ గైడ్) పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి, నేడు పదవి విరమణ పొందుతున్న డల్లు సింగ్ , శంకర్ , మారుతి , నారాయణ రెడ్డి , లను, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా పోలీసు కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...1986 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన బి.డల్లు సింగ్ - 1419) సోన్,40 సంవత్సరాలు,1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన జి.శంకర్, - 408), లోకేశ్వరం,36 సంవత్సరాలు,1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన జెడ్. మారుతి - 2355) భైంసా రూరల్,37 సంవత్సరాలు, 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన బి.నారాయణ రెడ్డి ( - 1658) లక్ష్మణ చందా,37 సంవత్సరాలు, వీరందరూ సుదీర్ఘ కాలం పాటు అంకితభావంతో సేవలు అందించి ఈరోజు పదవీ విరమణ చేశారు.వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితి గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో మంచి ఆరోగ్యం, శాంతియుత జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, ఏవో యూనుస్ అలీ, పోలీస్ ఆఫీసర్స్ అధ్యక్షులు విరాసత్ అలీ,సిబ్బంది ఉన్నారు.

## డాక్టర్ సంతోష్ రాజ్‌పై దాడి పై కూచాడి శ్రీహరి రావు పరామర్శ



నిర్మల్ జిల్లా ప్రతినిధి. మార్చ్ 31 (లోకల్ గైడ్)నిర్మల్ పట్టణంలోని ా౦= ఆసుపత్రి అధినేత డాక్టర్ సంతోష్ రాజ్‌పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు తీవ్రంగా స్పందించారు. మంగళవారం బాధితుడిని పరామర్శించిన ఆయన, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యులపై దాడులు చేయడం అమానుషమని, ఇటువంటి ఘటనలు సమాజానికి తగవని ఆయన అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. పోలీసులు త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయడం అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీహరిరావు తో పాటు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి, నిర్మల్ ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి కొట్టే శేఖర్, పుప్పాల రాజేశ్వర్, అమెడ కిషన్ , దేవరకోట చైర్మన్ అమెడ శ్రీనివాస్ మరియు డైరెక్టర్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## 2 లక్షలు రైతు రుణమాఫీ చెయ్యాలి బి కే ఎస్



నారాయణపేట మార్చి 31(లోకల్ గైడ్) : రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని భారతీ య కిసాన్ సంఘ్ డిమాండ్ చేసింది.మంగళవారం ఆమే రకు నారాయణపేట తాసి ల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జయకృష్ణ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బి కే ఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వము ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తా అని హామీ ఇచ్చి ఇంతవరకు చేయలేదని అన్నారు. ఆకారణంగా బ్యాంకులో రుణాలకు వడ్డీలు పెరిగిపోయి అప్పులు ఎక్కువ కావడం వల్ల రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పంటలు ఆరు గాలం పండించిన అడవి పందులు జింకలు, నెమలిల్లా కోతుల వల్ల పంటలు నాశ నం అవుతున్నయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బి కే ఎస్ జోనల్ కార్యదర్శి వెంకొబా, నగర ఉపాధ్యక్షులు బాపనపల్లి రాము,తంగు విశ్వనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ , నారాయణపేట బైరం కొండ జిల్లాల పూర్ జాజపురం షేర్నపల్లి పేరపల్ల పగిడి మారి గడిమున్కన్పల్లి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం: ఎస్పీ వినీత్



నారాయణపేట మార్చి 31:(లోకల్ గైడ్) నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో ఎచ్ సి గా విధులు నిర్వహిస్తున్న కే.బాలప్ప మంగళవారం పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యా లయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియా డారు.ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు 35 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందిం చిన బాలప్ప సేవలు అభినం దనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిర క్షణలో ఆయన పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసి స్తూ అభినందనలు తెలిపా రు.పదవి విరమణ అనంత రం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకో వాలని కార్యాలయ స్టాఫ్ కు ఆదేశించారు. పదవి విర మణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుం దని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇచ్చారు. బాలప్ప 1992 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖ లో చేరి, అంచలంచలుగా పీసీ, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో పదోన్నతీ పొంది, మొత్తం 10 పోలీస్ స్టేషన్లలో 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించి, దామ రగిద్ద పోలీస్ స్టేషన్ నుండి పదవి విరమణ పొందారు. ఆయనకు భార్య మణెమ్మ 4 గురు కూతుర్లు, ఒక కుమా రుడు ఉన్నారని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ. విజయ్ భాస్కర్, ఎస్ఐలు రాజు, నరేష్,డి పి ఓ సీనియర్ అసిస్టెంట్ అశోక్, అల్లుడు శివ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా కే.రతంగ్ పాండురెడ్డి

ప్రత్యేక ఆహ్వానితులుగా కొండా శ్వేత





నారాయణపేట మార్చి 31(లోకల్ గైడ్) :బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా సీనియర్ నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,ప్రత్యేక ఆహ్వానితులుగా నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.కాగా పార్టీ నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

## షెడ్యూలు కులాలు ,తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్ .సి , ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 31. (లోకల్ గైడ్) షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్ సి,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్ సి ,ఎస్ టి అట్రాసిటీ కేసుల జిల్లా స్థాయి విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి లపై దాడులతో పాటు, అస్పృశ్యత నివారణకు కేంద్ర ప్రభుత్వం 1989 లోనే చట్టం తీసుకువచ్చిందని, అనంతరం దానికి కొనసాగింపుగా వివిధ రకాల చట్టాలను చేస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన అకృత్యాల కేసుల సమీక్ష, నివారణకు జిల్లా స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల పై అకృత్యాల నివారణకు కృషి చేయాలని, అలాగే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎవరైనా ఎస్సీ, ఎస్టీల పై దాడులు చేస్తే ఎలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదవుతాయో, చట్ట ప్రకారం నమోదు చేసే కేసుల వివరాలు, అలాగే దాడులలో నష్టపోయిన వారికి చెల్లించే నష్టపరిహారం, కేసుల సమీక్ష, తదిత అంశాలన్నింటిని కూలంకషంగా సభ్యులకు వివరించారు



.అధికారులతో పాటు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీ ,ఎస్టీల పై దాడుల నివారణతో పాటు, చట్టాలు, అంటరానితనం, నిర్మూలనపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి వారికి సత్వర న్యాయం చేకూర్చే విధంగా జిల్లా యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని అయన తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ఎవరిపైనా వివక్షత అన్నది చూపించకూడదని, అలా వివక్షత చూపించిన వారిపై కేసులు నమోదవుతాయని, ప్రత్యేకించి ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులను నివారించేందుకుగాను ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసులు తమ దృష్టికి వచ్చిన వెంటనే కేసులు నమోదు చేస్తున్నామని, 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసుల విషయంలో సాక్షాలు, ఆధారాల బలంగా ఉన్నచోట దాడులకు పాల్పడ్డ వారిపై శిక్షలు పడిన సందర్భాలు చాలా ఉన్నట్లు వెల్లడించారు. ప్రతినెల చివరి పని దినం రోజున పౌరహక్కుల దినాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణ, అంటరానితనం నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులు దాడులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ముఖ్యంగా దేవాలయ ప్రవేశం లేకపోవడం, దేవదాసి వ్యవస్థ, అంటరానితనం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు .జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎంపికైన సభ్యులు బెజ్జం సైదులు ,మల్లేష్ కుమార్, అనిత కుమారి, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, భీరంపల్లి సైదులు, ధనలక్ష్మి లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని, సమాజంలో ఇంకా అక్కడక్కడ ఎస్సీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, ఎస్సీల సమస్యలను పట్టించుకోవాలని, అలాగే ఎస్సీ ,ఎస్టీ దాడుల కేసులలో తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని, గ్రామాలలో కొన్ని కేసులు పోలీస్ స్టేషన్ వరకు కూడా రానివ్వకుండా చూస్తున్నారని, ప్రభుత్వం తరపున ఎస్సీ, ఎస్టీలలోభరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఈ విషయాల పట్ల తెలియని వారికి అవగాహన కల్పించాలని ,ఎస్సీ ,ఎస్టీల పై దాడులు జరగకుండా చూడాలని ,ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రహదారులు, మురికి కాల్వలు సరిగా లేవని, ఎస్సీ కుటుంబాలకు ఇప్పటికీ సరైన టాయిలెట్ సౌకర్యం లేవని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, ఆర్డీవోలు ,డిఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నందు నామాజీ నీ సన్మా నించిన బిజెపి నాయకులు



నారాయణపేట మార్చి 31(లోకల్ గైడ్) :నారాయణపేట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గా ఎన్నికైన నందు నామాజీ నీ మంగళవారం ఆయన నివాసంలో బిజెపి నాయకులు శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిర్చి వెంకటయ్య,సైదప్ప,డి.మల్లేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ మహిళ మేలుకో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘంలో చేరి గెలుపును సాధించుకో.

గ్రామ గ్రామాన ఇంటికో మహిళ అనే నినాదంతో విస్తృతంగా ఐద్వా సభ్యత్వ చేర్పింపు

ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 31.(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహిళల సమస్యలపై నిరంతరం పోరాడే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)లో మహిళలు పెద్ద సంఖ్యలో సభ్యులుగా చేరాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ పిలుపునిచ్చారు .మంగళవారం నల్లగొండ మండలంలోని జీకే అన్నారం గ్రామంలో ఐద్వా సభ్యత్వ చేర్పింపు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలలో విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, మహిళలు పెద్ద ఎత్తున ఐద్వాలో చేరుతున్నారని తెలిపారు.మహిళల భద్రత, సంక్షేమ పథకాలు , వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఐద్వా సంఘమేనని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు ఇవ్వలేదు మరి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు అందిస్తామని చెప్పారు అవి కూడా చేయలేదు ఇస్తారా ఇవ్వరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి పథకంతో బంగారం పెడతానన్నారు అది కూడా చేయలేదు.అలాగే పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం వస్తున్న రూ.30-40 కూలి సరిపోదని, ప్రతిరోజు కనీసం రూ.300 కూలి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. పనికి తగిన వేతనం రాకుండా మహిళలు సరైన తిండి లేక అస్వస్థకు గురవుతున్నారు. అనారోగ్యంతో హాస్పిటల్ పాలు అవుతున్నారు. కాబట్టి పనికి తగిన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని హెచ్చరించారు, చేయకుంటే పెద్ద ఎత్తున మహిళలందరూ పోరాటాలు చేస్తామని బెదిరించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షురాలు సైదమ్మ కార్యదర్శి లక్ష్మమ్మ, చంద్రకళ భాగ్యమ్మ సుగుణమ్మ నాగమ్మ భ్రమరాంబ శృతి అంతమ్మ సుమలత సంధ్యారాణి స్వరూప జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ భద్రతపై పరిశోధన - గీతం స్కాలర్ కు పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి జె. వెంకట రమణా రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'విశ్లేషణాత్మక పద్ధతుల ద్వారా ఔషధ పదార్థాలలో జన్యు విష మలినాలను అంచనా' వేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్రబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రమణారెడ్డి చేసిన పరిశోధన, ఫార్మాస్యూటికల్ సమ్మేళనాల లో అతి తక్కువ స్థాయిలో ఉండే జన్యు విషపూరిత మలినాలను-అంటే డీఎన్ఏను దెబ్బతీసి, తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే పదార్థాలను-గుర్తించడానికి, అధునాతన, సున్నితమైన, తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుందని వెల్లడించారు. ఐసి హెచ్ ఎం 7 మార్గదర్శకాల వంటి ప్రపంచ నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా, ఈ అధ్యయనం ఆర్మోడాఫినిల్, కోలెసెవెలామ్ హైడ్రోక్లోరైడ్ వంటి కీలక ఔషధాలను విశ్లేషించడానికి గ్యాస్ క్రోమాటోగ్రఫీ-మాస్ స్పెక్ట్రోమెట్రీ (జీసీ-ఎంఎస్), అయాన్ క్రోమోటోగ్రఫీ (ఐసీ) వంటి అధునాతన పద్ధతులను వినియోగిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన అత్యున్నత కచ్చితత్వం, విశ్వసనీయతను నిర్ధారిస్తూనే, సరళమైన, పర్యావరణ హితమైన పద్ధతులకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ అధ్యయనం ఔషధ నాణ్యత నియంత్రణను గణనీయంగా బలోపేతం చేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన ఔషధ అభివృద్ధి పద్ధతులకు దోహదపడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ వెంకట రమణా రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గోపీనగర్‌లో ఘనంగా కుస్తీ పోటీలు

-విజేతలకు బహుమతులు అందజేసిన బీఆర్ఎస్ నేత..మారబోయిన రవి యాదవ్

-క్రీడలతో ఆరోగ్యం -యువతకు ఉజ్వల భవిష్యత్తు

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గోపీనగర్




ప్రాంతంలో రంగారెడ్డి జిల్లా అమేచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్, తుల్జా భవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాండు గౌడ్, అరవింద్ గౌడ్ సమన్వయంతో నిర్వహించారు. ఈ పోటీలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ రెడ్డి, ఉస్తాద్ పహిల్వాన్, పాండు, వెంకటేష్ గౌడ్, పహిల్వాన్ భగవాన్ సింగ్, జాతీయ స్థాయి రెజ్లింగ్ విజేతలు, శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న కుస్తీ క్రీడాకారులు మ్యాట్‌పై తమ ప్రతిభను చాటుతూ అద్భుత ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విజేతలకు బంగారు, వెండి పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ..క్రీడలు యువతలో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తా యి. ఇలాంటి కుస్తీ పోటీలు యువతను క్రీడల వైపు మళ్లించి మంచి భవిష్యత్తుకు దోహదపడతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీ దారులను ఉత్సాహపరిచారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం:

### గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు:

### ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:

### రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.



నిర్మల్ జిల్లా ప్రతినిధి.మార్చి 31,(లోకల్ గైడ్) నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు. ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు. ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట ప్రజానాయకుడు కొమ్ము సాయికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

-ప్రతిక్షణం ప్రజల కోసం కృషి చేస్తున్న సేవామూర్తి

-అని అభిమానులు, నాయకుల ప్రశంసలు




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అంబర్ పేట ప్రాంతానికి చెందిన ప్రముఖ యువ నాయకుడు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉండే కొమ్ము సాయి జన్మదినం (మార్చి 31) సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు. కొమ్ము సాయి సామాజిక సేవలో ప్రత్యేక గుర్తింపు సంపాదించు కున్నారు. అవసర సమయంలో ప్రజలకు అండగా నిలవడం, పేదలకు సహాయం చేయడం, యువతను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల ద్వారా ఆయన ప్రజల హృదయాలలో స్థానం సంపాదించారు. ముఖ్యంగా అంబర్ పేట పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై వెంటనే స్పందించే నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం శ్రమించే కొమ్ము సాయి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము అని పేర్కొన్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురా రోగ్యాలతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రాజకీయాలలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై స్పందించే నాయకుల కొరత ఉన్న సమయంలో కొమ్ము సాయి వంటి యువ నాయకులు ఆశాజనకంగా నిలుస్తున్నారు. స్థానిక స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండటం, సేవాభావంతో పనిచేయడం ఆయనకు ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చింది. భవిష్యత్తులో ఈ విధమైన ప్రజా సేవ కొనసాగిస్తే, ఆయనకు మరింత విస్తృత స్థాయిలో ప్రజాదరణ లభించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## భవ్యేష్, అనీష్‌ల ధోతీ వేడుకలకు ఆహ్వానం

-బొల్లేపల్లి కుటుంబంలో శుభకార్యం..ధోతీ వేడుకలు

-భవ్యేష్, అనీష్‌ల ధోతీ వేడుకకు అందరు ఆహ్వానితులే

-ప్రేమతో మనవళ్లకు దోతీ శుభాకాంక్షలు తెలిపిన.. తాతయ్య ఎం రమేష్ గౌడ్




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బొల్లేపల్లి సరిత - భాస్కర్ గౌడ్ దంపతులు తమ ప్రియ కుమారులు భవ్యేష్, అనీష్‌ల ఘనంగా ధోతీ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ శుభ కార్యక్రమానికి బంధుమిత్రులు, ఆత్మీయులు సమేతంగా హాజరై తమ ఆశీర్వాదాలు అందించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం 2026 ఏప్రిల్ 05 ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి హైదరాబాద్‌లోని నాగారం, ఎస్‌వి నగర్, రోడ్ నెంబర్.6లో ఉన్న ల్యాండ్ మార్క్ కన్వెన్షన్‌లో జరుగనుంది. కార్యక్రమం అనంతరం భోజన విందు కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకను బొల్లేపల్లి సుశీలమ్మ - సత్తయ్య గౌడ్ (తాతయ్య, నానమ్మ) స్నేహపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలకు ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ధోతీ వేడుకలు భారతీయ సంప్రదాయాలలో ఒక ముఖ్యమైన ఆచారం. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇలాంటి కుటుంబ వేడుకలు బంధుత్వాలను మరింత బలపరచడంతో పాటు ఆనందాన్ని పంచే సందర్భాలు గా నిలుస్తాయి అని విశ్లేషకులు అంటున్నారు.

## ఎండాకాలంలో వడదెబ్బ అతి ప్రమాదకరం, జాగ్రత్తలతోనే

-నివారణ సాధ్యం..డాక్టర్ శ్రీధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఎండాకాలం ప్రారంభమయ్యే సరికి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదానికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో తీవ్ర ఎండలు, వేడి గాలులు వీచే వేళలలో బయట తిరిగేవారు అధికంగా ప్రభావిత మవుతున్నారు. వడదెబ్బ ఎలా వస్తుంది? ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శరీరంలోని ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ దెబ్బతినడం వల్ల వడదెబ్బ సంభవిస్తుంది. ఎక్కువసేపు ఎండలో ఉండటం, తగినంత నీరు తాగకపోవడం, వేడి గాలులకు గురికావడం వంటివి ప్రధాన కారణాలు. వడదెబ్బకు గురైనప్పుడు కనిపించే ప్రధాన లక్షణాలు ఇవి: తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, దాహం పెరగడం, శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం (డీహైడ్రేషన్), మతిమరుపు, తల తిరగడం పాక్షిక లేదా పూర్తిగా అపస్మారక స్థితి, ప్రథమ చికిత్స, వడదెబ్బకు గురైన వ్యక్తికి తక్షణమే ఈ చర్యలు తీసుకోవాలి: వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తరలించాలి, శరీరాన్ని చల్లని నీటితో తుడవాలి లేదా తడి గుడ్డతో కప్పాలి, ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్ లేదా ఓఆర్ఎస్ ద్రావణం త్రాగించాలి, పరిస్థితి తీవ్రమైతే ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మధ్యాహ్న సమయంలో అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలి, బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ ఉపయోగించాలి, తెల్లని, సడలైన నూలు దుస్తులు ధరించాలి, రోజుకు ఎక్కువగా నీరు, ద్రవపదార్థాలు తీసుకోవాలి. తీవ్ర ఎండలలో బైక్‌పై దూర ప్రయాణాలు చేయకుండా ఉండాలి. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశముంది. చిన్నపిల్లలు, వృద్ధులు, బహిరంగ ప్రదేశాలలో పనిచేసే కార్మికులు వడదెబ్బకు ఎక్కువగా గురయ్యే ప్రమాదం ఉంది. సరైన అవగాహన, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వడదెబ్బను పూర్తిగా నివారించవచ్చు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎండ తీవ్రత ఉన్న రోజులలో జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## జేఎన్‌టీయూ మెట్రో వద్ద డ్రగ్స్ దందా బట్టబయలు చేసిన పోలీసులు

-కేపీహెచ్‌బి పోలీసుల అర్ధరాత్రి దాడి..గంజాయి, ఎమ్‌డీఎంఏ, ఎల్ఎస్‌డీ స్వాధీనం

-నలుగురు నిందితులను అరెస్టు చేసిన కూకట్ పల్లి పోలీసులు




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ సమీపంలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ వద్ద నడుస్తున్న డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు అర్ధరాత్రి దాడిలో బట్టబయలు చేశారు. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని గంజాయి, ఎమ్‌డీఎంఏ, ఎల్ఎస్‌డీ వంటి మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మార్చి 29 రాత్రి వచ్చిన విశ్వసనీయ సమాచారంతో ఎస్ఐ ఎం. మల్లేశం ఆధ్వర్యంలో పోలీసులు మార్చి 30 అర్ధరాత్రి 12:30 నుంచి 1:30 గంటల మధ్య పర్యవేక్షణ చేపట్టి, అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి, 4 గ్రాముల ఎమ్‌డీఎంఏ, 9 ఎల్ఎస్‌డీ బ్లాట్ పేపర్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారు హఫీజ్‌పేట్‌కు చెందిన బెండి సాయి భాను ప్రకాష్, కాప్రాకు చెందిన సరిపల్లి అనూప్ కుమార్ (పండు), కూకట్‌పల్లికి చెందిన శోభిత్ అలెన్‌మాని, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన రిపుంజయ్ జోధాగా గుర్తించారు. విచారణలో నిందితులు బెంగళూరు నుంచి అభిషేక్ అనే వ్యక్తి ద్వారా డ్రగ్స్ తెప్పించుకుని హైదరాబాద్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ డబ్బు సంపాదిస్తున్నట్లు వెల్లడైంది. కూరియర్ సర్వీసులు, ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా లావాదేవీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో అనిరుధ్ అనే వ్యక్తి కూడా సహకరించినట్లు గుర్తించారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను పంచనామా నిర్వహించి సీజ్ చేయడంతో పాటు, ఐదు మొబైల్ ఫోన్లు, ఒక స్కూటీని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరిన్ని వ్యక్తుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్య కలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కేపీహెచ్‌బీ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం




ఖమ్మం..( లోకల్ గైడ్:) ఖమ్మంప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యం: పోలీస్ కమిషనర్ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్, మార్కెట్ యూనియన్లు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ



కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు.ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతిరెడ్డి ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాలలకు ఎంపికలు



నారాయణపేట మార్చి 31 (లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా కేంద్రంమినీ స్టేడియంలో మంగళవారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గల క్రీడా పాఠశాలలో 4వ తరగతి నందు ప్రవేశం కొరకై జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిం చారు. ఈ ఎంపికలకు నారా యణపేట జిల్లాలోని వివిధ మండలాలకు సంబందించిన 74 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ జిల్లా స్థాయి లోఎంపిక అయిన బాల బాలికలకు ఏప్రిల్ 30, మే 1న నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు హాకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్, హైద్రాబాద్ నందు పంపబడునని ది వి ఎస్ ఓ వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డిలు,పి.ఇ.టీ లు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్ ను అవమానించిన వాటిని వెంటనే అరెస్ట్ చేయాలి

ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి డిమాండ్



నారాయణపేట మార్చి 31 (లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా మండలంలోని అమిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ ను సీతారాముల కళ్యాణం నుంచి బలవంతంగా లేపి అవమానించిన అగ్రకులానికి చెందిన మాజీ సర్పంచ్ స్వప్న,వెంకట్రామిరెడ్డి లను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షుడుడి.దేవేంద్రప్ప,కార్యదర్శినర్సింహ,అంబేద్కర్ సంఘం సభ్యుడు టి.ఆశప్పడిమాండ్ చేశా రు.మంగ ళవారం సర్పంచ్ లక్ష్మీ నీ పరామర్శించిన అనంతరం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ ఊరి కట్టు బాటు ప్రకారం ప్రతి సీతారాముల కల్యాణం లో సర్పంచ్ పూజలో కూర్చోవాలని నిర్ణయాన్ని కాదని వెంకట్రా మిరెడ్డి దంపతులు పూజలో కూర్చున్న సర్పంచ్ లక్ష్మీ నీ అగ్రకుల అహంకారంతో బలవంతంగా లేపి పంపి అవమానించారని అన్నా రు.దాంతో సర్పంచ్ పోలీసు లకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు వాటిని అరెస్ట్ చేయక పోవడం విడ్డూరం అని అన్నారు.మరొకరికి అవ మానం జరగరాదంటి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తా మని హెచ్చరించారు.కాగా కుల మార్పిడిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు.ఈ తీర్పును ప్రభుత్వాలు వెంటనే అమలు చేసి మత మార్పిడులు అరికట్టాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు ఎస్.విజయ్ కుమార్,ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులులక్ష్మణ్,కనకయ్య,హన్మంతు,ఎం.కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఏసీపీ కార్యాలయం ఖమ్మం...

హాట్‌స్పాట్లను సందర్శించిన కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్



లోకల్ గైడ్ : కల్లూరు : ఖమ్మం జిల్లా: రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా వి.ఎం.బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హాట్‌స్పాట్లను ఎన్‌హెచ్ఏఐ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సైట్ ఇంజనీర్లు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సిఐ తో కలిసి కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. రింగ్ సెంటర్‌లో వేసిన రంబుల్ స్ట్రిప్స్‌ను పరిశీలించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వైపు వెళ్లే వాహనాల వేగాన్ని నియంత్రించడానికి సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. రోడ్లు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించారు.అనంతరం "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్" 3వ దశలో భాగంగా హెల్మెట్ వాడకం, రహదారి భద్రతా నిబంధనలను పాటించడంపై వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్‌లో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆటో యూనియన్ సభ్యులు, దుకాణదారులు, ఇతర భాగస్వాములతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన'అరైవ్ అలైవ్' భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా కల్లూరు డివిజన్ లో వివిధ పోలీస్ స్టేషన్లు ఇతర శాఖలతో కలిసి 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

## త్రివేణి లో డాక్టర్ ఆనంది గోపాల్ జోషి జయంతి వేడుక



( లోకల్ గై డ్) ఖమ్మం :స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో ఆనంది గోపాల్ జోషి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి జోషీ చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని తొలి మహిళ డాక్టర్ ఆనంది గోపాల్ జోషి అనీ, ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుపుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలలో డాక్టర్ వృత్తిని పూర్తిచేసిన తొలి మహిళగా ఆనంది జోషిని అభివర్ణిస్తూ ఆమె ఆ వృత్తిని పూర్తి చేయడంలో భర్త పాత్ర మరువలేనిదని అనేక అవమానాలను ఎదుర్కొంటూ 1883 లోనే వైద్య వృత్తిని స్వీకరించి పట్టభద్రురాలయంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## " గత సంవత్సరం ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యూయేషన్ అమౌంటు , కులగననకు సంబంధించిన రెమ్యూనరేషన్ రాత్రి వరకు ఇవ్వకపోతే నేటి నుండి జరగబోయే పదవ తరగతి మూల్యాంకనమును బహిష్కరిస్తాము.

" పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- సుంకరి బిక్షం గౌడ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 31. (లోకల్ గైడ్) నల్గొండ మండలం , నర్సింగ్ బట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ మైలారం యాదగిరి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సమస్యలపై స్పందించిన పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ . ఉపాధ్యాయులకు , పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను, పి ఆర్ సి , డి . ఏ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి వరకు గత సంవత్సర 10వ తరగతి మూల్యాంకనకు సంబంధించిన అమౌంటు, కులగనణ సర్వే కి సంబంధించిన రెమ్యూనరేషన్ రానట్లయితే నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే పదవ తరగతి మూల్యాంకనమును బహిష్కరిస్తామని పిలుపునిచ్చారు.మైలారం యాదగిరి ఉద్యోగ విరమణ సమావేశంలో సుంకర బిక్షం గౌడ్ తో పాటు పాల్గొన్న నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు డివిఎస్ ఫణి కుమార్ , మండల విద్యాధికారిణి శ్రీమతి కత్తుల అరుంధతి , నల్లగొండ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల భాస్కర్ , బొడ్డు నాగయ్య , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు:

ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.



నిర్మల్ : లోకల్ గైడ్ :బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు. ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు



సంబంధించి వివరాలను చర్చించారు. ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబటి గురువయ్య పదవ వర్ధంతి సందర్భంగా "గురువయ్యా నాన్నా" పాట విడుదల.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 31. (లోకల్ గైడ్)ప్రముఖ కవి, తెలంగాణ ఉద్యమ గాయకుడు అంబటి వెంకన్న తన తండ్రి గురువయ్యని స్మరించు కుంటూ గురువయ్య పదవ వర్ధంతి సందర్భంగా "గురువయ్యా నాన్న" అనే పాటను విడుదల చేశారు. ప్రముఖ విమర్శకులు, తెలంగాణ చరిత్రకారుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా అంబటి సాంగ్స్ అని యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలనీ, సంసారం అనే బండిని లాగడంలో వాళ్లు చేసే కృషి అనితర సాధ్యమైనదని అన్నారు అట్లాంటి కుటుంబంలో కుటుంబ పెద్దగా వ్యవహరించే తండ్రి చనిపోవడం అత్యంత బాధాకరమైన అంశం అంబటి వెంకన్న తండ్రి అంబటి గురువయ్య ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ గా అటెండర్ గా తన జీవితాన్ని ప్రారంభించి దాదాపు 36 సంవత్సరాలు తన సేవలు వివిధ పాఠశాలల్లోనూ మండల ఆఫీసులను జిల్లా పరిషత్ లోను పనిచేసే తన సేవలు అందించినాడు అదేవిధంగా తన అటెండర్ ఉద్యోగాన్ని చేస్తూనే అటు వ్యవసాయాన్ని ఇటు కులవృత్తి అయిన చేపలు పట్టడం వంటి అనేక విషయాలలో ఆయన నిరంతరం శ్రమిస్తూ ఉండేవాడు తనకు ముగ్గురు కొడుకులు ఒక బిడ్డ వాళ్లను చదివించడంలోనూ వాళ్ళ పెళ్లిళ్లు చేయడంలోనూ ఎంతో తన జీవితాన్ని దార పోసినటువంటి వ్యక్తి అంబటి గురువయ్య పెద్ద కొడుకు అయినా అంబటి వెంకన్న ఉన్నత విద్యావంతుడై తెలంగాణ ఉద్యమంలో కవిత్వము పాటలు రాసి ప్రత్యక్ష ఉద్యమంలోనూ క్రియాశీలకంగా పని చేసిన ఉద్యమ కవి గాయకుడు మట్టి వెంకన్న 2016 లో తన తండ్రి చనిపోయినప్పుడు ఆయన దుఃఖంలో ఆ కుటుంబం అత్యంత విషాదంలో మునిగినటువంటి సందర్భాన్ని చూసిన ఆ తర్వాత అంబటి వెంకన్న తన తండ్రిని స్మరిస్తూ నాన్నే నా చిరునామా అనే దీర్ఘ కవితను వెలువరించడం జరిగింది. తండ్రితో తనకున్న అనుబంధాన్ని ఆ తర్వాత జరిగినటువంటి సంఘటన ప్రతిదీ ఆయన చాలా అద్భుతంగా కవిత్వం చేసిండు ఈ మధ్యకాలంలో అది పునర్ముద్రణ కూడా వేసే అవకాశం ఉన్నది ఏదేమైనా ఈ పాటతో అంబటి గురువయ్య ఆత్మ సంతృప్తిగా ఉంటుందని ఆశిస్తున్నాను. తెలంగాణ జీవభాషలో కవిత్వాన్ని పండిస్తున్న ప్రముఖ తెలంగాణ జీవకవి మునాసు వెంకట్ మాట్లాడుతూ ముఖ్యంగా నాన్న తన పిల్లలకు జన్మనివ్వడమే కాకుండా వారి ఆలనా పాలనా చూడడంలోనూ, వాళ్ళు అడిగింది ఇవ్వడంలోనూ కొత్త విషయాలు నేర్పించడంలోనూ తండ్రిని మించిన గురువు లేదని రుజువు చేస్తాడు. ఆ విషయాన్ని అంబటి వెంకన్న ఈ పాట ద్వారా అద్భుతంగా చెప్పడం జరిగింది. తండ్రిని తొలి గురువుగా ప్రకటిస్తూ "గురువయ్యా నాన్న - గుండె బలమయ్యా నాన్న/ గురువయ్యా నాన్న - నిండు చెరువయ్యా నాన్నా" అంటూ ఆ బ్రహ్మను మించిన గొప్ప వ్యక్తిగా అంబటి వెంకన్న నాన్నకు సముచితమైన స్థానాన్ని కల్పించి పాటను రాయడం జరిగింది. ఈ పాటలో తండ్రి తన పిల్లలను చూసే విధానం, తండ్రి తను ఎన్ని కష్టాలు ఉన్నా ఆ కష్టాన్ని కనపడనీయకుండా పిల్లల కళ్ళల్లో సంతోషాన్ని నింపడం కోసం అనునిత్యం ఆయన ఆరాటం, తండ్రిగా తన బాధ్యత ఎట్లా ఉంటది అనే విషయాన్ని చెప్పడం జరిగింది. అదే కాకుండా తండ్రి మరణానంతరం ఆస్తులను వెలునామాగా కోరుకుంటారు. కానీ అంబటి వెంకన్న తన పాటలో నాన్న అనే పదమే తనకు వీలునామాగా, నాన్నే తన చిరునామాగా చెప్పడం జరిగింది. అంబటి వెంకన్న గతంలో "నాన్నే నా చిరునామా" అంటూ అద్భుతమైన దీర్ఘ కవితను విడుదల చేశాడనీ అన్నాడు. అంబటి గురువయ్య మనవరాలు, వెంకన్న చిన్న బిడ్డ ప్రస్తుతం జేఎన్టీయూలో ఎంటెక్ చేస్తున్న అంబటి వేకువ తన తాత చిత్రాలకు ఏఐ ద్వారా జీవం పోసి ఈ వీడియోని చాలా అద్భుతంగా దృశ్యమానం చేసింది. ఈ కార్యక్రమంలో కవి ఉపన్యాసకులు వెల్దండి శ్రీధర్ ఇతర కవులు, కళాకారులతో పాటు కుల సంఘాల నాయకులు గుండు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 31. (లోకల్ గైడ్) ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు.ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా



శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు.అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని,మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## మహిళలకు ఎంతో ప్రయోజనం మహాలక్ష్మి పథకం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి31(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ: రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు ₹10,000 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆర్థికంగా లాభపడుతున్నారని తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని, అన్ని వర్గాల మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు. వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య, స్వీపర్‌గా పనిచేస్తూ ప్రయాణించే పి భాగ్య, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజనా, ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుప్పాల అర్పిత, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## మందిపల్లిలో 2లక్షలతో సీసీ రోడ్డు



నారాయణపేట మార్చి 31(లోకల్ గైడ్ న్యూస్)::మాగనూర్ మండలం మందిపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 2 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులునిర్వహిస్తున్నారు. మంగళవారం రోడ్డు పనులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యమంలో సర్పంచ్ రఘునాథ్ రెడ్డి ఉప్ప సర్పంచ్ ,వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పరిరక్షణ చట్టం పట్ల హర్షం



నారాయణపేట మార్చి 31(లోకల్ గైడ్ న్యూస్)::న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురావడం పట్ల నారాయణపేట సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక సి వి ఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక,గుజరాత్ రాష్ట్రాల్లో అమలవుతున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఒక మంచి సంకల్పంతో నిన్న ఆదివారం దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రివర్యులు ద్వారా అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ బిల్లును చట్టముగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈబిల్లు వలన కేవలం అడ్వకేట్ మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు రక్షణ ఆస్తుల పరిరక్షణ కూడా కల్పిస్తూ చట్టం రూపకల్పన చేయడం యావత్ తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్స్ ప్రయోజనం పొందినారన్నారు. ఈ చట్టాన్ని అమలు అమలు తీసుకురావాలని గతంలో రాష్ట్రంలోని న్యాయవాదులు ఎన్నో నిరసన చేపట్టిన ఉమ్మ డి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రు లు ఎంతో చొరవ చూపి చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు. వారందరికీ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ తరఫున రాష్ట్రంలోని న్యాయవాదులు అందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రి శ్రీహరి దేవరకద్ర శాసనస భ్యులు జి మధుసూదన్ రెడ్డి నారాయణపేట శాసనస భ్యులు చిట్టెం పర్నికా రెడ్డికి, మహబూబ్నగర్ శాసనస భ్యులు శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ గౌడ్ అడ్వకేట్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి డి . శివ రాజ్ అడ్వకేట్, వైస్ ప్రెసిడెం ట్ మునావర్ అడ్వకేట్ , జాయింట్ సెక్రెటరీ దినేష్ వర్మ అడ్వకేట్, నారాయణ పేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రాజేష్ ఘాట్, నాయకులు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఆటో కార్మికుడి కుటుంబానికి ట్రస్ట్ సాయం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి31:దుబ్బాక మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ సంఘానికి చెందిన గడ్డమీది కిష్టయ్య అనే ఆటో కార్మికుడు మృతి చెందిన విషయం తెలిసి స్థానిక నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో 1వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాల్వ రజిత - నరేష్ గారి నాయకత్వంలో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు కిరాణా సరుకులు అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ పట్టణ అంబేద్కర్ సంఘం నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్

**పవిత్ర తిరుమల క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం శ్రీవారి సేవలో పాల్గొన్న చిర్రా రవీందర్ యాదవ్ చిర్రా రవీందర్ యాదవ్ కి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులువచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలి అని వేడుకున్న చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాముఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి**



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:తిరుమల గిరిపై కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పవిత్ర తిరుమల క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ కి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమల నుంచి చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాదించాలి అని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ లో జరగనున్న ఎన్నికల్లోను పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాము అని ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.

రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుకోండి.

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 31. (లోకల్ గైడ్)రోడ్డు ప్రమాదాల నివారణ , ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కొండమల్ల పల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించబడినవి. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం , సమీప చూపు , కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మాట్లాడుతూ, "డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుంది. ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య" అని పేర్కొన్నారు. ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్ మరియు ఇతర వాహనదారులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించడం జరిగింది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని,"సురక్షిత ప్రయాణం సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, కొండ మల్లేపల్లి సీఐ నవీన్ కుమార్,ఎస్సై రమేష్, డిటిఅర్బి రిటైర్ సీఐ అంజయ్య,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది,వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు పాల్గొన్నారు.

## చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 31. (లోకల్ గైడ్)దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్. హెచ్. ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించి,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న , నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ మరియు డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే, అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్.ఐ రామూర్తి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి

డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆత్మహత్యలను నివారించాలి

జస్టిస్ బి చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్.




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి31(లోకల్ గైడ్ న్యూస్):దేశంలో నిరుద్యోగం లేకుండా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించి కొత్త వంగడాలను తయారు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే నిరుద్యోగం లేకుండా పోతుందని బి. చంద్రకుమార్, కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం రోజున వరంగల్ మహానగరం అబ్బని కుంట తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో రాష్ట్ర రైతుసంక్షేమ సమితి, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది అన్నారు. ఈ సదస్సు ప్రారంభం అయ్యే ముందు ఈ మధ్యకాలంలో మరణించిన రైతన్న ఉద్యమ నేత, అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత కుసం రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ బి .చంద్రకుమార్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశంలో వ్యవసాయ రంగం 60% మంది ఆధారపడి జీవిస్తున్నారు ఇటువంటి రంగాన్ని బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను ఆపాలంటే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనుకొని దీని నివారణకు ఏ రకంగా చర్యలు చేపట్టాలి అనే ఉద్దేశంతో డాక్టర్ స్వామినాథన్ కమిటీని వెయ్యడం జరిగింది అన్నారు. ఇట్టి కమిటీ అనేక రకాలుగా ఆలోచించి కొన్ని కొత్త వంగడాలను దిగుబడి పెరిగే విధంగా తయారుచేసి రైతాంగానికి దిగుబడి వచ్చే విధంగా విత్తనాలను అందించాలని ఇట్టి పంటలు ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేపట్టాలని రైతులకు రూపాయి పెట్టుబడికి మరో 50 పైసలు కలిపి మొత్తంగా రూపాయిన్నర అందించాలని ఆవిధంగా నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగిందని తెలిపారు. ఈరోజు వరకు ప్రభుత్వాలు అమలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయాలనే విధంగానే చూస్తున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈనాటి వరకు ఆలోచిస్తుంది ఇతర దేశాల కొన్ని పంటలను మన దేశంలో విచ్చలవిడిగా ఎలాంటి సుంఖాలు లేకుండా అమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వారికి అనుమతులు ఇవ్వడాన్ని చూస్తే మన వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేసే ఆలోచనతో ఉందని అన్నారు. దీని ఉద్దేశంగానే రైతులు పండిస్తున్న పంటలకు పూర్తిస్థాయిలో ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించకపోవడం నాణ్యమైన విత్తనాలను అందించకపోవడం విచ్చలవిడిగా విత్తన కంపెనీలకు అనుమతి ఇవ్వడంతో వీటిలోకొన్ని కంపెనీలు నకిలీ విత్తనాలను తయారు చేయడం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందీయకపోవడం వలన నష్టంలో వ్యవసాయ రంగం ఉండడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు విత్తనాలు ప్రభుత్వ పూర్తి కథతోనే ఇప్పటికైనా అందించాలి, పంటకు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊబిలో కురుకపోవడం రైతుల ఆత్మహత్యల పరంపర ఈరోజు వరకు కొనసాగుతూనే ఉన్నాయి ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ రంగాన్ని ఆదుకునేది పోయి మన వ్యవసాయ రంగాన్ని నష్టం వాటిల్లే విధంగా కేంద్ర ప్రభుత్వం ముమ్మరంగా కొనసాగిస్తున్న వ్యవసాయ రంగాన్ని బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తూనే వస్తున్నది అన్నారు. రైతుల పంటలకు పూర్తిస్థాయిలో ఎరువులను అందించకపోవడం మూలంగా సరైన సమయంలో పంటకు ఎరువు వెయ్యకపోవడం నష్టాలకు దారితీస్తున్నది, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే రైతులు, రైతు సంఘాలు ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఏర్పడిందని తెలిపారు ఈ సదస్సును ఉద్దేశించి చంద్రకుమార్ ప్రసంగించడం జరిగింది అన్నారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ రైతులు అనేక నష్ట కష్టాలకు ఓర్చుకొని పంటలు పండిస్తే సరైన ధరలు రాక పెట్టిన పెట్టుబడి రాకపోవడం మూలంగా అప్పుల ఊబీలో కూరుకుపోయి కొట్టుమిట్టు ఆడుతున్నారు. ఇట్టి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతుల పంటలకు సరైన ధరలు ప్రకటించకపోగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే విదేశీ పంటల దిగుమతికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ, సుంకాలను ఎత్తివేసిన కారణంగానే మన పంటల కు సరైన ధరలు రాకపోవడానికి కారణమని అన్నారు. రైతులు నష్టాలలో ఉంటేనే వ్యవసాయాన్ని వదిలి వేస్తారని ఉద్దేశంతో ఈ రకమైన దిగుమతులు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుంది దీని ఫలితంగానే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిన ఉద్దేశం అని అన్నారు. ఇట్టి చట్టాలను ఉపసంహరించుకుంటానని చెప్పిన మోడీ ఈ రోజు వరకు పూర్తిస్థాయిలో ఇట్టి చట్టాలను విరమించుకోకుండా ఎలాగైనా చట్టాలను అమలు చేసే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నాడు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే విధంగా చూస్తున్నాడు, మన వ్యవసాయాన్ని నష్టాల్లో ఉండాలని ఉద్దేశంతోనే పంటలకు సరైన మద్దతు ధరలు ప్రకటించకుండా రైతును రాజును చేస్తానని మాటలు మాట్లాడుతూ రైతాంగాన్ని మభ్యపెడుతున్నారు. పంటలు కొనుగోలు చేయకపోవడం ప్రవేటు వ్యాపారస్తులకు రైతులు పంటలను తెగ నమ్ముకోవడం మూలంగానే పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊబిలో కూరుకు పోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు మన పంటలకు సరైన ధర ఉండాలన్న మన వ్యవసాయం నష్టాల్లో లేకుండా ఉండాలన్న రైతులమంతా ఐక్యంగా ప్రభుత్వాలపై పోరాటాన్ని కొనసాగించి మన హక్కులను మనం సాధించుకున్నప్పుడు మాత్రమే మన వ్యవసాయాన్ని మనం నిలబెట్టుకుని పరిస్థితి ఏర్పడుతుందని ఈ సదస్సును ఉద్దేశించి వెంకట్ నారాయణ ప్రసంగించారు.

### ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే ఈ డిమాండ్లను అమలు చేయాలని రాష్ట్ర సదస్సు తీర్మానించనైనది .

1) స్వామినాథం సిఫారసులను అమలు చేయాలి, 2) రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ఇట్టి పంటలకు మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలి, 3) విత్తనం, విద్యుత్తు, మార్కెట్ కొత్త చట్టాలను ఉపసంహరించుకోవాలి, 4) విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ప్రభుత్వమే 50% సబ్సిడీతో అందించాలి, 5) ఫసల్ బీమా పథకాన్ని కొనసాగించాలి, ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలి, 6) పంటలకు అనుకూలంగా కేంద్రీకరణ చేపట్టి 75% సబ్సిడీపై యంత్రం పరికరాలు అందించాలి, 7) బలవంత భూసేకరణ ఆపాలి, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి, 8) ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందిస్తూ వారి కుటుంబంలో ఒకరికి 10000 /-పింఛన్ ఇవ్వాలి, 9) 60 సంవత్సరాలు పైబడిన రైతులకు ప్రతి నెల 6వేల రూపాయల పింఛను అందించాలి, 10) రైతు సంఘం నుండి స్థానిక సంఘాల్లో మహిళ రైతులకు సభ్యునిగా ఎన్నుకోవాలి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోమిడి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు. ఓదల రాజయ్య తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి. సోమ రామ్మూర్తి తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్, పల్నాటి మల్లేశం రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రైతు సంక్షేమ సమితి, వంగూరు నరసింహ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు సంక్షేమ సమితి, సంగతి రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి, వన్నాల తిరుపతిరెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రైతు ఐక్యవేదిక తెలంగాణ, ఇందూరి తిరుపతి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రైతు హక్కుల సాధన సమితి, మస్కు తిరుపతి కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు రైతు హక్కుల సాధన సమితి, ఊరటి అంశాల రెడ్డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రైతు సంఘం,

మమ్మద్ షేక్ హుస్సేన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి తెలంగాణ రైతు సంఘం, వరికల కిషన్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రైతు రక్షణ సమితి సభ్యులతో పాటు 200 మంది రైతులు కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## మూగజీవలకు గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తు టీకాలు, చర్యలు -రేగులగూడెం సర్పంచ్ మోతి వీరస్వామి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 31 : కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ లోని అనంతరం గ్రామం నందు సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి ఆధ్వర్యంలో లో మూగజీవలకు గాలి కుంటు వ్యాధి నివారణకు ముందస్తుగా సర్పంచ్ చొరవతో గాలికుంటు వ్యాధి (ఫుట్ అండ్ మౌత్ డీజీస్ - యఫ్ ఎం డీ ) నివారణకు మండల పశువైద్యుల సలహాలు చూచనల మేరకు ముందస్తుగా టీకాలు వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ వ్యాధి మూగజీవల్లో అత్యంత ప్రమాదకరమైన, వేగంగా వ్యాపించే అంటువ్యాధి దీనిని సారైనా టైం లో గ్రహించి నివారణ చెయ్యకపోతే రైతుకు భుజం విరిగినంత పనివుతుంది అన్నారు .అలాగే పశువైద్య సిబ్బంది ప్రజలతో మాట్లాడుతూ ఇది అత్యంత ప్రమాదకరమైన వైరస్ లాంటి వ్యాధి, దీని లక్షణాలను ముందస్తుగానే గుర్తించాలి అంటే మూగజీవల్లో అధిక జ్వరం, నోరు, నాలుక, చిగుళ్లు మరియు కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడుతాయాని వీటిని ముందుగానే గుర్తించాలాని అన్నారు.ఈ వ్యాధి సోకినా పశువులు, మూగజీవలను గుంపులనుండి వేరుచేసి, ఆయా ప్రాంతల్లో బ్లీచింగ్ చల్లి శుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తపడాలని సూచించినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తోంది. అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలి అనీ పశువైద్య సిబ్బంది గ్రామ పంచాయతీ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, వార్డ్ మెంబర్ పిట్టల కార్తీక్, కమలాపురం పశువైద్య సిబ్బంది, అనంతరం గ్రామం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తలనొప్పిని సాధారణ సమస్యగా భావించవద్దు.

**యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, న్యూరో సర్జరీ వైద్య బృందం....వెల్లడి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి31(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, అత్యంత ప్రాణాపాయ పరిస్థితి నుంచి మెదడు శస్త్ర చికిత్సచేసి వ్యక్తిని కాపాడామని డాక్టర్ జయానంద్ సుదీర్ అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయనంద్ సుదీర్ మాట్లాడుతూ అకస్మాత్తుగా వచ్చే తీవ్రమైన తలనొప్పిని చాలాసార్లు సాధారణ సమస్యగా భావిస్తామని, కొన్ని సందర్భాల్లో అదే తలనొప్పి, మెదడులో దాగి ఉన్న ప్రాణాపాయకరమైన సమస్యకు సంకేతంగా ఉంటుందన్నారు.అటువంటి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఒకటి బ్రెయిన్ అన్యూరిజం, మెదడులోని రక్తనాళం బలహీనమై బెలూన్‌లా ఉబ్బి, ఎప్పుడైనా పగిలే ప్రమాదం ఉన్న స్థితి ఉంటుందన్నారు.బ్రెయిన్ అన్యూరిజం పగిలినప్పుడు మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరుగుతుందని,ఇది క్షణాల్లోనే స్ట్రోక్, శాశ్వత నర సంబంధిత లోపాలు, కోమా లేదా మరణానికి దారితీయవచ్చన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం లేకుండా మెదడు స్కాన్‌లు చేయడం, ఖచ్చితమైన నిర్ధారణకు రావడం, వెంటనే సరైన శస్త్రచికిత్స చేయడం అత్యంత కీలకం అన్నారు.ఈ అత్యవసర పరిస్థితిలో యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌లోని న్యూరో సర్జరీ వైద్య బృందం సకాలంలో స్పందించి పగిలిన భారీ బ్రెయిన్ అన్యూరిజంతో బాధపడుతున్న 49 ఏళ్ల వరంగల్ ప్రాంతానికి చెందిన రోగి ప్రాణాలను వైద్య బృందం కాపాడగలిగిందన్నారు.49 సం. పురుషుడు అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పితో యశోదా హాస్పిటల్‌కు తీసుకువచ్చారని, వెంటనే సిటి స్కాన్ చేయగా మెదడులో రక్తస్రావం ఉన్నట్లు తేలిందనీ ,తదుపరి పరీక్షల్లో మెదడులోని రక్తనాళంలో పెద్ద బ్రెయిన్ అన్యూరిజం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ అన్యూరిజం మెదడుకు పెద్ద భాగానికి రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళంపై ఉండటంతో పాటు, దానినుంచి కీలకమైన చిన్న రక్తనాళాలు బయటకు వస్తుండటంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందనీ,అందువల్ల అత్యవసరంగా ఓపెన్ బ్రెయిన్ శస్త్రచికిత్స (మైక్రోసర్జికల్ క్లిప్పింగ్) నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్‌డా. వంశి రెడ్డి పరుపాటి, వాసుకిరణ్ రెడ్డి,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ,ముగిసినేం ఎన్ ఎస్ ఎస్ వేసవి కాల శిబిరం




నారాయణపేట మార్చి 31:(లోకల్ గైడ్ న్యూస్):చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఆధ్వ ర్యంలో నారాయణపేట మండలం జాజాపూర్ లో గత వారం రోజులు గా కొనసాగిన ఎన్ ఎస్ ఎస్ వేసవి కాల ప్రత్యేక శిబిరం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ మాట్లా డుతూ వాలంటీర్లు చదువు తో పాటు సామాజిక సేవలో ముందుండాలని పిలుపు ఇచ్చారు.గత వారం రోజుల్లో గ్రామంలో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన పనులను, డ్రగ్స్ రహిత సమాజము కొరకు చేపట్టి నా ర్యాలీ, పాఠశాల పరిసరాలలోని చెత్తను తొలగించడం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. యూనిట్ 1 వాలంటీర్లకు వసతి సౌకర్యం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతికి, గ్రామ ఉప సర్పంచ్ కాట్రే సంగీత, ఉప సర్పంచ్ లక్ష్మణ్ లకు, కార్యక్రమం విజయవంతానికి సహకరిం చిన జిల్లా కోఆర్డినేటర్ డా.ప్రవీణ అలాగే కళాశాల ప్రిన్సిపాల్ చైర్మన్ డా. మెర్సీవసంతకు కృతజ్ఞతలు తెలిపారు.

## పుర చైర్ పర్సన్ కొండా శ్వేత మార్నింగ్ వాక్



నారాయణపేట మార్చి 31(లోకల్ గైడ్ న్యూస్)::నారాయణపేట పట్టణంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యాయాదవ్ మంగళవారం ఉదయం 9,10 వార్డుల్లో వార్డు కౌన్సిలర్లు మహేష్, జయశ్రీ తో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు.వార్డుల్లో సమస్యలపై ఆరాదీశారు. ప్రధానంగా ప్రజలు పారిశుద్ధ్యం పట్ల సహకరించాలని కోరారు.చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని మున్సి పాలిటీ ఆటోల్లోనే వేయాలని సూచించారు.పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యమని సూచించా రు.ఏ సమస్య ఉన్నా నేరుగా సంప్రదించాలని అన్నారు.

## భావోజి జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 31:(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట జిల్లా, కొత్త పల్లి మండలం, తిమ్మారె డ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి 4 వ తేదీ వరకు నిర్వహించబడుతున్న ప్రసిద్ధ భావోజి జాతర సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో భద్రతా ఏర్పాట్లు చేపట్టి నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మంగళ వారం రోజు జాతర నిర్వహ ణను సమగ్రంగా పరిశీలించి న ఎస్పీ, పోలీస్ అధికారుల కు పలు కీలక సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమ ని పేర్కొన్నారు. తేరు కార్యక్ర మం ఎటువంటి అవాంఛనీ య సంఘటనలు లేకుండా నలుగు దిక్కుల రోప్ పార్టీలు ఏర్పాటు చేయాలని, ముం దస్తు బందోబస్తు ప్లాన్ ఏర్పా టు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల రాకపో కలు సజావుగా సాగేందుకు ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేయబడినట్లు, వాహనాల పార్కింగ్ కోసం వేర్వేరు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు వివరిం చారు.జాతరలో భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి సంఘట నలను అరికట్టేందుకు మఫ్టీలో (సివిల్ డ్రెస్సులో) పోలీసులను మోహరించా మని తెలిపారు. అదనంగా, మహిళలు మరియు పిల్లల భద్రత కోసం ప్రత్యేక బృందా లు ఏర్పాటు చేయడం జరి గిందన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందిం చేందుకు క్యూఆర్టి టీం ఏర్పాటు చేయాలని, జాతర ప్రాంగణంలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, భక్తులు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.జాతర సమయంలో ప్రజలు పోలీస్ అధికారులతో సహకరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు తెలియ జేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, ఎస్బి ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య ఆదివాసీ క్రాంతి విరామం
## గుండెపోటుతో మాజీ మావోయిస్టు, సీనియర్ జర్నలిస్ట్ మృతి



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అడవి బిడ్డల గొంతుక మూగబోయింది. విప్లవ పంథాలో నడిచినా, కలం పట్టి కథనం రాసినా, నిరంతరం అట్టడుగు వర్గాల సంక్షేమం కోసమే పరితపించిన పోతుగంటి క్రాంతి (45) సోమవారం గుండెపోటుతో కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆయన మరణవార్త విని మండల ప్రజలు, పాత్రికేయ లోకం దిగ్భ్రాంతికి లోనయ్యారు.విప్లవ పథం నుండి అక్షర యజ్ఞం వరకుచిన్నతనం నుండే కమ్యూనిజం భావజాలంతో పెరిగిన క్రాంతి, తొలుత సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో చురుగ్గా పనిచేశారు. అనంతరం మావోయిస్టు పార్టీలో చేరి ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో సుదీర్ఘకాలం గెరిల్లా ఉద్యమంలో పాలుపంచుకున్నారు. అరెస్టయిన అనంతరం జనజీవన స్రవంతిలో కలిసిన ఆయన, సమాజంలోని సమస్యలను ఎత్తిచూపేందుకు పత్రికా రంగాన్ని వేదికగా చేసుకున్నారు.జర్నలిస్టుల పెన్నిధి.. ఆదివాసీల వారధిప్రస్తుతం 'దిశ' దినపత్రికలో పనిచేస్తున్న క్రాంతి, ములకలపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారు. జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం, తోటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాల సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయం.ఆదివాసీ గొంతుకగా'ఆదివాసీ జీవన విధానం' యూట్యూబ్ ఛానల్ ద్వారా అడవి బిడ్డల ఆచారాలను, వారి కష్టనష్టాలను బాహ్య ప్రపంచానికి పరిచయం చేశారు. కేవలం జర్నలిస్టుగానే కాకుండా, అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆదివాసీ కుటుంబాలకు అండగా నిలిచారు. క్రాంతి మరణం అడవి బిడ్డలకు ఒక బలమైన గొంతును దూరం చేసింది. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి. పలువురు ప్రముఖుల సంతాపం. ముగిసిన పోరాట యాత్ర కొండకోనల్లో తిరుగుతూ ఆదివాసీల జీవన ప్రమాణాలను అధ్యయనం చేసిన ఆ పరిశోధనాత్మక హృదయం నేడు ఆగిపోయింది. ఆయన మృతితో తిమ్మంపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. క్రాంతి మృతికి రాజకీయ నాయకులు, పౌర సమాజం మరియు పాత్రికేయ మిత్రులు ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు.

## కొండెక్కిన చికెన్ ధరలు

**తక్కువ మార్జిన్ తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు బందుకు పిలుపు**



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము , మధుపాల్ రెడ్డి , మురళి , యాసిన్ , వాసు , ఉదయ్ , నరేష్ , శేషగిరిరావు , హన్మంతరావు , శేఖర్ , రెహమాన్ తదితరులు పాల్గొన్నారు .

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు వేల కోట్ల ఆదా సిద్దిపేట కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) మార్చి31: మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా గణనీయమైన ఆర్థిక ప్రయోజనం చేకూరుతోందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.మంగళవారం సిద్దిపేట ఐడీఓసి సమావేశ మందిరంలో మహిళా ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.



2023 డిసెంబర్ 9న ప్రారంభమైన ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు రూ.10,012.15 కోట్లను ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలు 290.27 కోట్ల సార్లు వినియోగించుకున్నారని చెప్పారు.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, దుబ్బాక డిపోల ద్వారా 866.66 లక్షల మంది మహిళలు ప్రయాణించి రూ.333.89 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను కూడా కలెక్టర్ వెల్లడించారు. ఆరు గ్యారంటీలలో భాగంగా జిల్లాలో 3,33,332 తెల్ల రేషన్ కార్డులను 10,37,262 మందికి అందజేస్తూ, ప్రతి నెల 6,583.867 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 11,241 ఇళ్లను మంజూరు చేసి, అందులో 9,854 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి చేసి రూ.204.44 కోట్లు లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 2,06,627 గృహాలకు రూ.98.09 కోట్లతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.రైతు భరోసా పథకం ద్వారా 3,20,379 మంది రైతులకు రూ.355.68 కోట్లు అందజేసినట్లు చెప్పారు. అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీతో పాటు మహిళల ఉచిత ప్రయాణాలకు కూడా భారీగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మహిళలు తమకు లభించిన ప్రయోజనాలను ఇతరులకు తెలియజేసి సంక్షేమ పథకాల సద్వినియోగానికి తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అలాగే, సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు అన్ని ఆర్టీసీ బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో పోలీస్ కమిషనర్ సందేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి గ్రామంలోని ఆర్.వి.ఎం మెడికల్ కళాశాలలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్, ఐపీఎస్ హాజరై విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోవద్దని కోరారు.యువత మత్తు పదార్థాలు మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఒక్కసారి తప్పు మార్గంలో వెళ్లితే అది జీవితాన్నే దెబ్బతీస్తుందని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, ఇది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని స్పష్టం చేశారు.వైద్య వృత్తి పవిత్రమైనదని పేర్కొంటూ, ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడకూడదని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సీనియర్లు లేదా అధ్యాపకులను సంప్రదించి పరిష్కారం కనుగొనాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ హాస్పిటల్‌లోని సీసీటీవీ మానిటరింగ్ వ్యవస్థను పరిశీలించారు. భద్రతా పరంగా ఎప్పటికప్పుడు నిఘా కొనసాగించాలని, ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే స్పందించేలా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు, గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, ములుగు ఎస్ఐ రఘుపతి, హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.నంగా నివాళులు అర్పిస్తున్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభం



మిడ్జిల్ మార్చి 31(లోకల్ గైడ్ ):ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు హెచ్‌పీవీ (హ్యూ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాల పైబడిన మరియు 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు అందించనున్నారు. బాలికల్లో గర్భాశయ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులను నివారించేందుకు ఈ కార్యక్రమం ముఖ్యమని వైద్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. మిర్జా, ఎంపీడీవో గీతాంజలి గారు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అయూబ్ ఖాన్ పాల్గొన్నారు. అలాగే ఫార్మసిస్టు శివకుమార్, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, ఏఎన్‌ఎంలు పద్మజ, గీత, రాజేశ్వరి, నీలమ్మ, శ్రీదేవి, చంద్రకళ, తిరుపతమ్మ మరియు ఆశ కార్యకర్తలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్‌ను వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమయానికి టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు.

## నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 31. (లోపల గైడ్). నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు.మంగళవారం ఆయన తిప్పర్తి మండలం, దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకుద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ,డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు.రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.వానకాలం సీజన్‌లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ, పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు.అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు . రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని, నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు.అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు, ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈ ఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## సీ సీ రోడ్ కు శంకుస్థాపన చేసిన సర్పంచ్ జీ. సుజాత



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 31 : కారేపల్లి మండలం పాటిమీదిగుంపు గ్రామ పంచాయతీ లో సీ సీ రోడ్ కు శంకుస్థాపన చేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ సుజాత. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పంచాయతీ కీ కేటాయించిన నిధులతో గ్రామ రహదారులు అన్నీ శుభ్రతతో నోచుకోనున్నాయి అనీ ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మంజుల, వార్డ్ నెంబర్ ఈసం రమేష్, గ్రామ నాయకులు బాలకృష్ణ, రమేష్, భాస్కర్, లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## టార్గెట్‌ను మించి బాదేపల్లి మార్కెట్ ఆదాయం



మిడ్జిల్ , మార్చి 31 (లోకల్ గైడ్ ): వ్యవసాయ మార్కెట్ కమిటీ బాదేపల్లి మార్కెట్ ఫీజు ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని అధిగమించింది. గత ఆర్థిక సంవత్సరం 202425లో రూ.697.63 లక్షల ఆదాయం నమోదు కాగా, 202526 సంవత్సరానికి తెలంగాణ మార్కెటింగ్ శాఖ రూ.684.50 లక్షల టార్గెట్‌ను నిర్దేశించింది.ఈ లక్ష్యాన్ని మించి 31.03.2026 నాటికి రూ.702.92 లక్షల ఆదాయం సమీకరించడం విశేషంగా నిలిచింది. మార్కెట్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం, రైతులు, వ్యాపారుల సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు తంగెళ్ల జ్యోతి, వైస్ చైర్మన్ ఎ. రాజేందర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు ఖాజా పాషా, సునీల్ కిషోర్ మరియు కార్యదర్శి అశ్వక్ అహమ్మద్, సూపర్‌వైజర్ ధరమ్ వీర్ సింగ్, కార్యాలయ సిబ్బంది కలిసి పరస్పరం అభినందించుకున్నారు.

## రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహచారి కీ శుభాకాంక్షలు.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనా నరసింహ చారిని పలువురు న్యాయవాదులు, శ్రేయోభిలాషులు మంగళవారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారుకలు. సోమవారం ఉప్పర్ పల్లి లోని 8 ఎం ఎం కోర్టులో బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ పోటీలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో దాదాపు 250 మంద న్యాయవాదులు తమ ఓటు హక్కు ద్వారా ఎన్ని కోన్నారు. న్యాయవాది ఎస్ వెంకట్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉప్పర్ పల్లి లోని రాజేంద్రనగర్ 8 ఎం ఎం కోర్టు ప్రధాన కార్యదర్శిగా బీ నరసింహ చారి గెలుపొందాడంతో న్యాయవాదులు నరసింహ చారి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తోటి న్యావాదులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి కాలం ఒక సంవత్సరం పాటు ఉంటుందని తెలియపరిచారు.

## భావోజి జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 31: (లోకల్ గైడ్ ):నారాయణపేట జిల్లా, కొత్త పల్లి మండలం, తిమ్మారె డ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి 4 వ తేదీ వరకు నిర్వహించబడుతున్న ప్రసిద్ధ భావోజి జాతర సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో భద్రతా ఏర్పాట్లు చేపట్టి నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మంగళ వారం రోజు జాతర నిర్వహ ణను సమగ్రంగా పరిశీలించి న ఎస్పీ, పోలీస్ అధికారుల కు పలు కీలక సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమ ని పేర్కొన్నారు. తేరు కార్యక్ర మం ఎటువంటి అవాంఛనీ య సంఘటనలు లేకుండా నలుగు దిక్కుల రోప్ పార్టీలు ఏర్పాటు చేయాలని, ముం దస్తు బందోబస్తు ప్లాన్ ఏర్పా టు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల రాకపో కలు సజావుగా సాగేందుకు ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేయబడినట్లు, వాహనాల పార్కింగ్ కోసం వేర్వేరు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు వివరిం చారు.జాతరలో భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి సంఘట నలను అరికట్టేందుకు మఫ్టీలో (సివిల్ డ్రెస్సులో) పోలీసులను మోహరించా మని తెలిపారు. అదనంగా, మహిళలు మరియు పిల్లల భద్రత కోసం ప్రత్యేక బృందా లు ఏర్పాటు చేయడం జరి గిందన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందిం చేందుకు క్యూఆర్టి టీం ఏర్పాటు చేయాలని, జాతర ప్రాంగణంలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, భక్తులు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.జాతర సమయంలో ప్రజలు పోలీస్ అధికారులతో సహకరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు తెలియ జేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, ఎస్బి ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేఆర్, అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట మార్చి 31: (లోకల్ గైడ్ ):స్వాతంత్ర్యసమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని, అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14 న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ గతేడాది జయంతి వేడుకలను ఎలా నిర్వహిం చారోఖీఈ సారి అలాగే నిర్వహించాలని ఏర్పాట్లలో ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పరంగా అధికారి కంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఈ నెల 5 న జిల్లా కలెక్టరేట్ లోనే నిర్వహిస్తామని, 14 న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతిని జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించడం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. కాగా సమావేశంలో పాల్గొన్న పలువురు దళిత సంఘాల సభ్యులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. గతంలో విగ్రహ ఏర్పాటు కు మున్సిపల్ లో కౌన్సిల్ తీర్మానం కూడా చేయడం జరిగిందని వారు తెలపగా, పట్టణంలోని ఎర్రగుట్ట వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మరి కొందరు సభ్యులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు, ప్రభుత్వ అనుమతులతో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం అని కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రతి ఏటా అంబేద్కర్ జయంతి తర్వాత జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జాతర ను కూడా అట్టహాసంగా నిర్వహిస్తామని, అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు ప్రభుత్వ పరంగా ఏదైనా ఆర్థిక సహాయం అందించాలని అంబేద్కర్ జాతర కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ పరంగా అంబేద్కర్ జాతర కు ఎలాంటి నిధుల ప్రొవిజన్ లేదని, జయంతిని మాత్రమే ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతూ వస్తుందని ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ. రషీద్, కౌన్సిలర్ మహేష్, జయశ్రీ, దళిత సంఘాల సభ్యులు శరణప్ప, ఈశ్వరమ్మ, మహా దేవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కోసం గ్యారంటీ లేదుడ మిడ్జిల్‌లో సిలిండర్ కోసం వినియోగదారుల తంటాలు




మిడ్జిల్, మార్చి 31(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. గ్యాస్ పొందేందుకు వినియోగదారులు గంటల తరబడి బారులు తీరుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున నుంచే ఏజెన్సీ వద్దకు చేరుకున్న మహిళలు, వృద్ధులు, కార్మికులు సిలిండర్ కోసం ఎదురు చూస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.ఇటీవల సరఫరాలో ఆలస్యం జరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది తమ బుకింగ్ చేసినప్పటికీ రోజుల తరబడి సిలిండర్ అందడం లేదని వాపోతున్నారు. దీంతో హోటళ్లు, టీ స్టాళ్లు, చిన్న వ్యాపారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా ప్రత్యామ్నాయంగా మట్టి పొయ్యిలు, కట్టెలను వినియోగించాల్సి వస్తోందని మహిళలు చెబుతున్నారు. ధరలు పెరుగుతున్న సమయంలో ఇలాంటి సమస్యలు మరింత భారంగా మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది మాత్రం సరఫరాలో సాంకేతిక సమస్యలు, డిమాండ్ పెరగడం వల్ల ఆలస్యం జరుగుతోందని చెబుతున్నారు. త్వరలోనే పరిస్థితి సాధారణం అవుతుందని హామీ ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## 85 వేలకే తై బజార్ వేలం చినరిపల్లి శాంతకు దక్కిన హక్కు



మిడ్జిల్ మార్చి 31(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల పరిధిలోని రాణి పేట గ్రామంలో నిర్వహించిన తై బజార్ వేలం ఉత్సాహంగా జరిగింది. సర్పంచ్ మాధవి మల్లేష్ ఆధ్వర్యంలో, ఎంపీఓ రాజశేఖర్ సమక్షంలో ఈ వేలం కార్యక్రమం నిర్వహించారు.ఈ వేలంలో పలువురు పోటీ పడగా, చివరకు చినరిపల్లి శాంత రూ.85 వేల అత్యధిక ధరకు తై బజార్ హక్కులను దక్కించుకున్నారు. గ్రామపంచాయతీకి ఈ వేలం ద్వారా ఆదాయం లభించడంతో అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించామని, గ్రామ అభివృద్ధికి వచ్చిన ఆదాయాన్ని వినియోగిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మ్యాగ్నెట్ విద్యాసంస్థల అధినేతకు గౌరవ డాక్టరేట్

వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ న్యూయార్క్ సంస్థ ఆధ్వర్యంలో అందజేత

అవార్డు అందుకున్న ఎండి వాజిద్ పాషా




( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ పట్టణంలోని మ్యాగ్నెట్ విద్యాసంస్థల అధినేత ఎండి వాజిద్ పాషా ను గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకోవడం జరిగింది. దేశ




రాజధాని న్యూఢిల్లీలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ న్యూయార్క్ సంస్థ నుండి గౌరవ డాక్టరేట్ ను మంగళవారం అందుకోవడం జరిగింది. అదేవిధంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ యాక్టివ్ మెంబర్గా ఎండి వాజిద్ పాషా ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎండి వాజిద్ పాషా మాట్లాడుతూ... ఈ డాక్టరేట్ రావడం ఎంతో సంతోషంగా ఉందని మరియు తనపై మరింత బాధ్యత పెరిగిందని తమ యొక్క రంగంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు. అవార్డు రావడంతో విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అతివల ఉచిత బస్ ప్రయాణంతో అభివృద్ధి దిశగా ఆర్టీసీ

మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.

నారాయణపేట మార్చి 31: (లోకల్ గైడ్ ):రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభించిన తొలి పథకం మహాలక్ష్మి పథకమే అని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణ బస్ ను సీఎం ప్రారంభించారని, 2023 డిసెంబర్ 3 న రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 290 కోట్లకు పైగా మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయడంతో రూ. 10 వేల కోట్లకు పైగా అదా అయిందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 290 కోట్ల మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో మక్తల్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఉచిత బస్ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. పుట్టింటికి వెళ్ళాలంటే భర్త, కొడుకు తో మహిళలు డబ్బు అడిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు మహిళలు నయా పైసా ఖర్చు పెట్టకుండా రాష్ట్రంలో ఏ పుణ్యక్షేత్రానికైనా వెళ్లి రావచ్చని, విద్యార్థినిలు, యువతులు పాఠశాలల,కళాశాలకు వెళ్లవచ్చనీ ఆయన స్పష్టం చేశారు. గతంలో ఆర్టీసీ కార్మికులు 56 రోజుల పాటు నిరసన చేసినా, 50 మంది కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని మంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ నీ ఆడుకోవాలని, బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని సీఎం సంకల్పిశీచి మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో నాడు నష్టాల్లో ఉన్న ఆర్టీసీ నేడు ఆదాయం దిశగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం చేసిన మహిళల డబ్బు ప్రభుత్వమే చెల్లించి ఆర్టీసీ కి జీవం పోసిందని స్పష్టం చేశారు. నారాయణపేట లో ఇప్పటివరకు



123 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించిందని వెల్లడించారు. దీంతో నారాయణ పేట జిల్లా మహిళలు రోజుకు 12 లక్షలు ఆదా చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం డబ్బు చెల్లించడం ద్వారా ఆర్టీసీ ని బతికించుకోగలిగామ న్నారు. ప్రతిపక్షాలు ఉచిత బస్సు పై అవహేళన గా మాట్లాడుతున్నాయని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు చాలా డబ్బు ఆదా చేసుకున్నారని మంత్రి తెలియజేశారు.నిజం గడప దాటక ముందే అబద్ధం ఊరు తిరిగి వస్తుందని ప్రతిపక్షాలనుద్యేశించి ఎద్దేవా చేశారు.ఇంటిని నడిపే శక్తి ఉన్న మహిళలు దేనినైనా సాధించగలరని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు,పెట్రోల్ బంక్ ల నిర్వహణ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సులను కొనుగోలుకు జిల్లాలోని 11 మండలాల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం 30 లక్షల చొప్పున రుణాలు ఇచ్చిందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉందని, జిల్లాలో మహిళల భద్రత, గౌరవాన్ని కాపాడే బాధ్యత జిల్లా అధికారులపై ఉందని తెలిపారు. మహిళలను గౌరవిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చాక వరి ని సిరి చేశామన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధర ఇవ్వడం తో పాటు బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. వాటిని సన్న బియ్యం గా మార్చి రేషన్ షాపుల ద్వారా ప్రతీ పేద వాడికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్నామని గుర్తు చేశారు. చివరగా మక్తల్ నియోజకవర్గంలో తారు రోడ్డు లేని ఊరు అంటూ ఉండదని, అలాగే రోడ్డు ఉన్న ప్రతీ ఊరికి ఆర్టీసీ బస్సునునడిపించాలని, ముఖ్యంగా పాఠశాలల సమయానికి ఆయా గ్రామాలకు బస్సులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య కు మంత్రి సూచించారు. మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో రూ.5 కోట్లతో నూతనంగా ఆర్టీసీ బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసుకుందాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి గొప్ప పథకం అన్నారు. మహిళల చేతుల్లోనే డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ పథకంతో మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల కోట్లు ఆదా అయిందన్నారు. మహిళల ఉచిత బస్ ప్రయాణ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కొత్త కొత్త పథకాలు తీసుకువచ్చే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ మొగులప్ప, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్కు ముందస్తు చర్యలు ఎరువుల నిల్వలపై అధికారుల సమీక్ష

కుత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : వ్యవసాయ అధికారి మహేష్ హెచ్చరిక



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇన్పుట్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి మహేష్, తహశీల్దార్ సయ్యద్ సర్వర్, డిప్యూటీ తహసీల్దార్ వై కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సయ్యద్ సర్వర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలను రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. వచ్చే వారం నుంచి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఎరువుల విక్రయ కేంద్రాల్లో తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో డీలర్లు పూర్తి సహకారం అందించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ అన్ని ఎరువుల డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు అందరూ సమన్వయంతో పనిచేసి మండలంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా కృషి చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కన్నాయిగూడెం మండలానికి చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## హెచ్.సి.ఏ కార్యదర్శిగా ఎన్నికైన జీవన్ రెడ్డి ను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్) హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన మన్నే జీవన్ రెడ్డి ని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సన్మానించారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎంపిక పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నికర లాభాల్లో రైతు సేవ సహకార సంఘం.

- సిబ్బంది మెరుగైన పనితీరుతో సొసైటీ లాభాల బాట.
- రైతులు సకాలంలో రుణాలు చెల్లించి మరింత అభివృద్ధికి సహకరించాలి.
- ఎఫ్ఎస్ సిఎస్ సంఘం పర్సన్ ఇంచార్జ్ సురేష్.
- సహకార సంఘం 50వ సాధారణ సర్వసభ్య సమావేశం.

లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ రైతు సేవ సహకార సంఘం ప్రస్తుతం నికర లాభాలతో ముందు సాగుతుందని పర్సన్ ఇంచార్జ్ సురేష్,మేనేజర్ శ్రీనివాస సంగారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం 50వ సాధారణ సర్వసభ్య సమావేశం సొసైటీ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బిఐ, ఎసిబి తాండూర్ మేనేజర్ శ్రీనివాస సంగారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో సంఘం సభ్యులు పలువురు తమ సమస్యలపై అధికారులను ఆరా తీయగా, తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతులకు భరోసానిచ్చారు. అనంతరం సంఘం పర్సన్ ఇన్చార్జి సురేష్ మాట్లాడుతూ... సంఘం అభివృద్ధిలో పురోగతి సాధించాలంటే రైతుల తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. తద్వారా సంఘం అభివృద్ధికి సహకరించిన వారవుతారన్నారు. ముఖ్యంగా మొండిబకాయిదారులకు వడ్డీ పైన 25 శాతం రాయితీతో వెసులుబాటు కల్పిస్తున్నాము. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రుణాలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మురళి గౌడ్, సిబ్బంది ప్రవీణ్, ఫయాజ్,పెంటప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, సామరస్యమే లక్ష్యం

- పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం
- మహబూబ్ నగర్ ఎస్పీ జానకి



మహబూబ్ నగర్ మార్చ్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారు శాంతి కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి హిందూ, ముస్లిం మరియు ఇతర మతాల పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సమావేశంలో పాల్గొన్న వారందరూ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ఇటీవల ఉగాది, రంజాన్ మరియు శ్రీరామనవమి పండుగలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు. ఇదే విధంగా రాబోయే హనుమాన్ జయంతి, బక్రీద్ వంటి పండుగలను కూడా పరస్పర గౌరవంతో, మతసామరస్యంతో జరుపుకోవాలని




సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.పండుగల సందర్భంగా ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.

### సోషల్ మీడియా పై ప్రత్యేక హెచ్చరిక:

సోషల్ మీడియా వేదికలలో తప్పుడు ప్రచారం చేయడం, వదంతులు వ్యాప్తి చేయడం, ఒక మతాన్ని లేదా సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు షేర్ చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.ఎవరు అయినా చట్టాన్ని చేతిలోకి తీసుకుని అల్లర్లు, గొడవలు సృష్టించినా, సమాజ శాంతి భంగం చేసినా, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు హాని కలిగించే చర్యలకు పాల్పడినా వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ శాంతి కమిటీ సమావేశం ముఖ్య ఉద్దేశం జిల్లాలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి మరియు ఇతర పండుగలు ఎలాంటి మతపరమైన వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడిన అంశాన్ని సమీక్షించడం మరియు భవిష్యత్తులో కూడా ఇదే వాతావరణాన్ని కొనసాగించడమేనని ఎస్పీ గారు తెలిపారు. ఇప్పటికే పండుగలు శాంతియుతంగా నిర్వహించబడినందుకు అన్ని మతాల పెద్దలకు అభినందనలు తెలియజేశారు.ఇకముందు కూడా ప్రతి పండుగను పరస్పర గౌరవంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. సమావేశంలో పాల్గొన్న హిందూ, ముస్లిం మత పెద్దలు కూడా దీనికి పూర్తి సమ్మతి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, మహబూబ్‌నగర్ రూరల్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తదితరులు, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 31. (లోకల్ గైడ్) మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఏప్రిల్ నెలలో నిర్వహించుకోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల చేయమై మంగళవారం ఉదయాదిత్య భవన్లో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని ఆయా వర్గాల అభివృద్ధి ,సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి లాంటి ఉత్సవాలను గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు నిర్వహించేందుకు సర్క్యులర్ జారీ చేస్తామని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు మహనీయుల చరిత్రను తెలియజేసేలా సందేశాలు ఏర్పాటు చేస్తామని, మహనీయుల జయంతి వేడుకల రోజున వివిధ పథకాల కింద లబ్ధిదారులకు వాటి ఫలితాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవసరమైతే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామన్నారు. అంతకుముందు ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే జయంతుల సందర్భంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, జయంతుల సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు ఇతర ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన కలెక్టర్ కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పి రమేష్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి హాజరు కాగా, విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.

## నికర లాభాల్లో రైతు సేవ సహకార సంఘం.

- సిబ్బంది మెరుగైన పనితీరుతో సొసైటీ లాభాల బాట.
- రైతులు సకాలంలో రుణాలు చెల్లించి మరింత అభివృద్ధికి సహకరించాలి.
- ఎఫ్ఎస్ సిఎస్ సంఘం పర్సన్ ఇంచార్జ్ సురేష్.
- సహకార సంఘం 50వ సాధారణ సర్వసభ్య సమావేశం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ రైతు సేవ సహకార సంఘం ప్రస్తుతం నికర లాభాలతో ముందుసాగుతుందని పర్సన్ ఇంచార్జ్ సురేష్,మేనేజర్ శ్రీనివాస సంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం 50వ సాధారణ సర్వసభ్య సమావేశం సొసైటీ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బిఐ, ఎసిబి తాండూర్ మేనేజర్ శ్రీనివాస సంగారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో సంఘం సభ్యులు పలువురు తమ సమస్యలపై అధికారులను ఆరా తీయగా, తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతులకు భరోసానిచ్చారు. అనంతరం సంఘం పర్సన్ ఇన్చార్జి సురేష్ మాట్లాడుతూ... సంఘం అభివృద్ధిలో పురోగతి సాధించాలంటే రైతుల తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. తద్వారా సంఘం అభివృద్ధికి సహకరించిన వారవుతారన్నారు. ముఖ్యంగా మొండిబకాయిదారులకు వడ్డీ పైన 25 శాతం రాయితీతో వెసులుబాటు కల్పిస్తున్నాము. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రుణాలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మురళి గౌడ్, సిబ్బంది ప్రవీణ్, ఫయాజ్,పెంటప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోగా వెంకటయ్య నిబద్ధత అభినందనీయం.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.






లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మండల ఎంఈవోగా వెంకటయ్య సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రశంసించారు. మంగళవారం పదవి విరమణ పొందిన వెంకటయ్య ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..వెంకటయ్య ఉపాధ్యాయుడిగా,ఎంఈఓగా సుదీర్ఘకాలం పాటు తాండూర్ ప్రాంతంలో విద్య అభివృద్ధికీ కృషి చేస్తూ ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నతికీ కృషి చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా విద్యా రంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ముఖ్యంగా, విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.పదవి విరమణ అనంతరం కూడా తన అనుభవంతో సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, పట్టణ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.
- వాళ్ళ సంతోషమే సమాజానికి సుభిక్ష.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో దాదాపు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా, మంగళవారం తాండూర్ ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మహిళామణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని తెలిపారు.బస్సు సర్వీసులు సరిపోవడం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీతో సమన్వయం చేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్లు వివరించారు.ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేక నిరుపేద మహిళలకు ఎంతో లాభదాయకంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు గారు, మాజీ డీసీసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్, కర్ణం పురుషోత్తం, ప్రభాకర్ గౌడ్ తో పాటు పట్టణ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్
- రోడ్డు భద్రతపై కీలక సూచనలు




మహబూబ్ నగర్ మార్చ్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి గారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ హాజరై ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించి అవగాహన సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఆటోలకు ట్రాఫిక్ నంబర్లు వేయించుకోవడం వల్ల డ్రైవర్లకు మరియు పోలీసులకు గుర్తింపు సులభమవుతుందని, ప్రయాణికులు మరిచిపోయిన వస్తువులను సులభంగా గుర్తించి తిరిగి అందించవచ్చని పేర్కొన్నారు.మొబైల్ ఫోన్ వినియోగం చూపుపై ప్రభావం చూపి ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలను ట్రా ద్వారా వివరించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలని సూచించారు. అలాగే పార్కింగ్ మరియు బస్ స్టాండ్ ల వద్ద వాహనాలను సింగిల్ లైన్‌లో పార్క్ చేయాలని సూచించారు.కంటి పరీక్షల అనంతరం అవసరమైన ఆటో డ్రైవర్లకు కళ్లజోళ్లు త్వరలోనే కంటి పరీక్షలు రాగానే పంపిణీ చేయడం జారుతుంది. ఆటో డ్రైవర్లు మంచి పేరు సంపాదించుకుని, ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఎస్పీ గారు కోరారు.



### రోడ్డు భద్రత మనందరి బాధ్యత

సురక్షితంగా ప్రయాణిద్దాం – సురక్షితంగా గమ్యాన్ని చేరుదాం

ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి రెండు నెలల పాటు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు ముందుకు వచ్చిన “మునాఫ్ మిల్క్ పాయింట్” (వివిఎన్ఆర్ డెయిరీ) యజమాని మొహమ్మద్ మునాఫ్ ని జిల్లా ఎస్పీ గారు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు భాస్కర్ రెడ్డి, బాల్య నాయక్, 100 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. మరియు ఇతర ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తథ్యం.

- ఏడిసి నరసింహారెడ్డి సేవలు ఎంతో చిరస్మరణీయం.
- తాండూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్.
- ఘనంగా పట్లోళ్ల నరసింహారెడ్డి పదవి విరమణ.



లోకల్ గైడ్/తాండూర్:ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ అనేది తథ్యమని తాండూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు ఆర్టీసీ ఉద్యోగి (ఏడిసి) పట్లోళ్ల నరసింహారెడ్డి పదవి విరమణ వేడుకలను డిపో ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపో మేనేజర్, రాజకీయ నాయకులు, తదితరులు హాజరై మాట్లాడారు. 30 సంవత్సరాల కాలం పాటు ఎన్నో ఒడిదొడుకులను అధిగమించి, పదవి విరమణ పొందుతున్న నరసింహారెడ్డి శేష జీవితం బాగుండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా నరసింహారెడ్డి సిబ్బంది అందరితో ఎల్లప్పుడూ ఆప్యాయతగా మెలిగేవారని, విషయమేదైనా ముక్కుసోటి స్వభావే అని ప్రశంసించారు. ఇకముందు ఆయన జీవితం సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 31. (లోకల్ గైడ్) ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ,మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ విషయమై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ,మండల స్థాయి అధికారులతో ఇదే విషయమై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామ, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ఈ గ్రామ,వార్డు సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు అందర్నీ ఆహ్వానించాలన్నారు. గ్రామ సభలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని చెప్పారు. గ్రామసభకు హాజరయ్యే వారి కి అవసరమైన టెంటు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలని, ఆయా పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి వారి ద్వారా వారు పొందిన లబ్ధిపై మాట్లాడించాలన్నారు. గ్రామసభల నిర్వహణ వివరాలన్ని రిపోర్టు రూపంలో డాక్యుమెంటేషన్ చేసి పంపించాలని తెలిపారు. గ్రామసభ సక్రమ నిర్వహణకు గాను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, గ్రామ సభకు సంబంధించి గ్రామ అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. గ్రామ సభలలో భాగంగా ఆయా పథకాల కింద లబ్ధిదారులకు లబ్ధిని కల్పించే పత్రాల పంపిణీ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామసభల ను సవ్యంగా నిర్వహించేందుకు తక్షణమే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ,వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేలా ఉండేలా చూడాలని, జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరిని గ్రామ సభలకు పిలవాలని, ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని, ముఖ్యంగా రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ జీవిత బీమా, పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం వంటి వాటన్నిటిపై తెలియజేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆయా శాఖల సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్ నాయక్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేస్తాం శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్






లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో 10 వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా కార్యక్రమంలో భాగంగా సభాపతి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 2 కోట్ల 4 లక్షల వ్యయంతో కూడిన 6 కోట్ల 21 లక్షల మహిళలుఉచిత ప్రయాణం చేశారన్నారు. అదేవిధంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు ఇస్తున్నట్లు స్పీకర్ తెలిపారు.అదేవిధంగా స్వంత ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవుతున్నాయని తెలిపారు.రేషన్ కార్డుల మంజూరు, సన్న బియ్యం పంపిణీ, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.కానీ గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన మహిళలకు నెలకు 2,500 రూపాయల ఆర్థిక సహాయం, స్కూటీ, తులం బంగారం ఇవ్వలేక పోతున్నామని , ఆర్థిక పరిస్థితులు మెరుగైన తరువాత త్వరలోనే ఈ హామీలను కూడా అమలు చేస్తామని ఆయన అన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళలకు పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహిళలకు అన్ని విధాలుగా భరోసా ఇస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని స్పీకర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాకేష్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకీ, ఆర్టీసీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో త్రాగునీటి సమస్యల నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




లోకల్ గైడ్ తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :మంగళవారము సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ నెం.08416-235291 కు కాల్ చేయవచ్చని, వేసవి కాలంలో త్రాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో త్రాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినదని , ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు పై నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలు తమ ప్రాంతాల్లో త్రాగునీటి కొరత, పైప్‌లైన్ లీకేజీలు, ట్యాంకర్ సరఫరా లోపాలు వంటి సమస్యలను తెలియజేయవచ్చు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్ పి సి ఇ ఓ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ , ఇ ఇ రవి కుమార్ లు తదితరులు ఉన్నారు.

## ఏప్రిల్, 2 వ తేదీ నుంచి నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఈ నెల 2వ తేదీ నుంచి నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సభలు సమార్ధవంతంగా నిర్వహించాలని, పాఠశాల/పంచాయతీభవన్/బహిరంగ ప్రదేశం/ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు ప్రారంభించాలని, గ్రామ వార్డు సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,



ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, గ్రామ సభలలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖల అధికారులు గ్రామ పెద్దలు స్వయం సహాయక సంఘాల సభ్యులు యువత రైతులు మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, సిపిఓ సౌమ్య, సంక్షేమ శాఖల అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషు రామ్, పద్మావతి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మత్సశాఖ అధికారి పూర్ణిమ, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన వీడ్కోలు..సేవలకు సీపీ అభినందనలు



సైబరాబాద్, లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వారిలో ఎస్ఐ కె.యాదయ్య (నందిగామ పోలీస్ స్టేషన్), ఎస్ఐ డి. చంద్రశేఖర్ (బాచుపల్లి పోలీస్ స్టేషన్), ఆర్ఎస్ఐ హెచ్. బాలకిషన్, ఏఆర్ఎస్ఐ పి. విష్ణువర్ధన్ రెడ్డి, ఏఆర్హెచ్‌సీ పి. ధర్మరావు (సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్) ఉన్నారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ..పోలీసు సేవ అనేది సాధారణ ఉద్యోగం కాదని, సమాజానికి అంకితభావంతో చేసే మహత్తర బాధ్యత అని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది తమ సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రజల భద్రత కోసం వారు చేసిన కృషి, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అదేవిధంగా పోలీసు అధికారుల విజయాల వెనుక వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని సీపీ పేర్కొన్నారు. విధులలో ఉన్న సమయంలో కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుని అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం వారు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో సుఖశాంతులు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి.అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ వెంకట్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జ్ జి.మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపండి

అదనపు డీసీపీ రవి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి31(లోకల్ గైడ్ న్యూస్): పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని అదనపు డీసీపీ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు కె సుధాకర్, యం. డి. యాకుబ్ అలీ,ఏ.ఆర్.ఎస్.ఐ లు సయ్యద్ సాధత్ అలీ,ఎస్.ఉపేంద్రం,హెడ్ కానిస్టేబుళ్లు డి. గత్తయ్య, కె. సోమనారాయణ,జి. ప్రేమ్ సుందర్,ఆర్. సమ్మయ్య వున్నారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్ ఆర్. ఐ స్పర్జన్ రాజ్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

- మున్సిపల్ చైర్మన్ గడ్డం గడ్డం అనన్య వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి




లోకల్ గైడ్ తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ఆద్వర్యంలో జరిగిన వికారాబాద్ పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ సమావేశంలో ఎక్స్ అఫిషియో హోదాలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు.వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉమా శంకర్, కమీషనర్ విక్రం సింహా రెడ్డి, వార్డుల సభ్యులు, అధికారులు. ఈసందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ....ఇటీవల జరిగిన పురపాలక సంఘం ఎన్నికలలో ప్రజల ఆదరణ, అభిమానంతో విజయం సాధించి బాధ్యతలు స్వీకరించిన పాలక కార్యవర్గానికి ముందుగా నా అభినందనలు.అదేవిధంగా నూతన పాలక వర్గం ఆద్వర్యంలో జరుగుతున్న మొదటి బడ్జెట్ సమావేశం సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు.బడ్జెట్ విషయాలపై అవగాహన కోసం త్వరలోనే ప్రొఫెషనల్స్ తో మీకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయిస్తాను.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నేను మంత్రి గా ఉన్నప్పుడు,




కేంద్ర మంత్రి, స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గారితో మాట్లాడి రూ. 2,300 కోట్లతో వికారాబాద్ పట్టణానికి శాటిలైట్ ప్రాజెక్టు మంజూరు చేయించాను. దేశంలో మొత్తం ఏడు శాటిలైట్ ప్రాజెక్టులు మంజూరు అయితే అందులో ఇది ఒకటి. అయితే దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు మారడంతో ఆ నిధులలో మెజారిటీ రాలేదు.ఇప్పుడు మన ప్రభుత్వంలో కొడంగల్ కు దీటుగా వికారాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాను.మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాలలో అవసరమైన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయిస్తాను. పట్టణం పరిధిలో అవసరమైన మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి లను మంజూరు చేయించడానికి రైల్వే శాఖతో ప్రయత్నాలు చేస్తున్నాను.ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్న జంక్షన్లను అభివృద్ధి చేయిస్తాను.మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి గారు నిర్మించిన శివసాగర్ చెరువును పూర్తిగా ఆధునికీకరణ చేయిస్తాను. హైదరాబాద్ ఎన్టీఆర్ పార్కు తరహాలో ఇక్కడ కూడా పార్కును ఏర్పాటు చేయిస్తాను.నిధులు తెచ్చి ఇచ్చే బాధ్యత నాది, సక్రమంగా అవసరమైన చోట మాత్రమే ఖర్చు చేయండి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి మన వికారాబాద్ ప్రాంతానికి సాగునీరు తీసుకు రావడానికి ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి పథకాలను తీసుకురావాలని ప్రయత్నం చేశాను. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసి మన ప్రాంతానికి అన్యాయం చేసింది.పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మన ప్రాంతానికి తీసుకురావాలని మళ్ళీ ప్రయత్నాలు చేస్తున్నాను.ఈసారి ఖచ్చితంగా విజయం సాదిస్తాం. ఈ పథకం పూర్తయితే మన వికారాబాద్ పట్టణానికి త్రాగునీటితో పాటుగా నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు తొలగుతాయి. 60 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఎవీణూ నిధులు 270 కోట్లు త్వరలోనే మంజూరు అవుతాయి.అనంతగిరిని వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మన ప్రాంతంలోని మూడు వేల మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు పట్టణ పరిధిలోని నారాయణపూర్ లో వంద ఎకరాలలో టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి చేసి నాలుగు వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నం చేశాను. గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదు, మళ్ళీ ఇప్పుడు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించాను.పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తాను.ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ మనవాళ్ళే, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలి.ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కట్టుగా పనిచేసి నిధులను సక్రమంగా, సమర్ధవంతంగా ఖర్చు చేసి వికారాబాద్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి, నా వంతుగా మీకు పూర్తి సహకారం ఉంటుందినేను అందరు రాజకీయ నాయకుల లాంటి వ్యక్తిని కాదు, నాకు ఆదాయం, ఆస్థులపై ఆశ లేదు.వికారాబాద్ ప్రాంతం అభివృద్ధి నా లక్ష్యం, మర్రి చెన్నారెడ్డి గారి లాగా ఈ ప్రాంతం అభివృద్ధి పై నా ముద్ర ఉండాలని నా కోరిక.చిన్న వయసులోనే చైర్మన్ అయిన నా కూతురు గడ్డం అనన్య పై మీ అందరి ఆశీర్వాదం ఉండాలి. చైర్ పర్సన్ గడ్డం అనన్య గారు మాట్లాడుతూ... వార్డుల సభ్యులు చెప్పిన సమస్యలను అన్నింటినీ నేను వ్యక్తిగతంగా నోట్ చేసుకున్నాను.ప్రతి వార్డులో పర్యటించి కామన్ ప్రాబ్లమ్స్ ను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేద్దాం. మీ వార్డులలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది గురించి అవగాహన కలిగి ఉండాలి. తద్వారా ఇబ్బందులు తలెత్తిన సమయంలో వెంటనే సంబంధిత ఉద్యోగిని అప్రోచ్ కావడానికి వీలవుతుంది.గౌరవ స్పీకర్ గారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని అధికంగా నిధులను తీసుకుని రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం..సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత భీమాపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాలకు చెందిన నిర్మాణ కార్మికుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు, ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. పని ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రాణహానిని నివారించవచ్చని అధికారులు స్పష్టం చేశారు. సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..మహిళలు, చిన్నారుల గుర్తింపులో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేబర్ క్యాంపులలో నిబంధనలు, భద్రతా చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలపై తరచూ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు లేదా కేసులు జరిగినప్పుడు బాధితులతో సానుభూతితో వ్యవహరించాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులకు కనీస వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రమాద బీమా, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్టాల ఉల్లంఘనకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..కార్మికులకు తగిన సౌకర్యాలు, కనీస వేతనాలు, ఇన్సూరెన్స్ సదుపాయాలు తప్పనిసరిగా అందించాలని పేర్కొన్నారు. కార్మిక చట్టాల అమలుపై కఠిన పర్యవేక్షణ అవసరమని సూచించారు. అదేవిధంగా పరిశ్రమలు, లేబర్ క్యాంపులలో సీసీ కెమెరాలు, యాక్సెస్ కంట్రోల్ వంటి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, సేఫ్టీ ట్రైనింగ్ కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేసి భద్రపరచడం, తగిన లైటింగ్, మౌలిక వసతులు కల్పించడం అవసరమన్నారు. కార్మికుల పిల్లల కోసం విద్యా సౌకర్యాలు కల్పించడం కూడా యాజమాన్యాల బాధ్యతగా పేర్కొన్నారు. ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు ఈపిఎఫ్, ఎంపీ చట్టం అమలు కీలకమని తెలిపారు. పీఎఫ్, పెన్షన్, ఇన్సూరెన్స్ పథకాల ద్వారా ఉద్యోగులకు ఆర్థిక భద్రత లభిస్తుందని వివరించారు. ఉద్యోగుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, సమయానికి చెల్లింపులు చేయాలని సూచించారు. లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ..కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కనీస వేతనాలు, ఓవర్‌టైం చెల్లింపులు తప్పనిసరి అని పేర్కొన్నారు. అన్ని కార్మికుల వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేయాలని, నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ..నిబంధనలు పాటించని నిర్మాణ సైట్లపై జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎం.ఉదయ్ రెడ్డి, పీఎఫ్ కమిషనర్ మనోజ్ కుమార్, సిఎంసి డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డల గొంతుక మూగబోయింది! విప్లవ వీరుడు క్రాంతి కి జన నీరాజనం!

### సొంత గ్రామం తిమ్మంపేటలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు!

### తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, జర్నలిస్టులు, రాజకీయ ప్రముఖులు

### డప్పు కొట్టి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : విప్లవ పథంలో తుపాకీ పట్టినా జనజీవన స్రవంతిలో కలం పట్టి కథనం రాసినా ఆయన లక్ష్యం ఒక్కటే, అది అట్టడుగు వర్గాల సంక్షేమం. అడవి బిడ్డల కష్టనష్టాలను బాహ్య ప్రపంచానికి చాటిచెప్పిన ఆదివాసీల వారధి, సీనియర్ జర్నలిస్ట్ పోతుగంటి క్రాంతి (45) అంతిమయాత్ర సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. గుండెపోటుతో ఆయన ఆకస్మిక మృతి చెందడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి.ప్రజా వెల్లువలా అంతిమయాత్రక్రాంతి భౌతికకాయాన్ని కడసారి వీక్షించేందుకు తిమ్మంపేట గ్రామం జనసముద్రమైంది. విప్లవోద్యమ కాలం నాటి పరిచయాలు, జర్నలిస్టుగా సంపాదించుకున్న మిత్రబృందం, ఆయన సేవా కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ఆదివాసీ కుటుంబాలు వేలాదిగా తరలివచ్చాయి. జోహార్ క్రాంతి అంటూ మిన్నంటిన నినాదాల మధ్య అంతిమయాత్ర సాగింది.ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులుఈ అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని క్రాంతికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా డప్పు కొట్టి, నృత్యం చేస్తూ క్రాంతి పోరాట పటిమను స్మరించుకోవడం అందరినీ కదిలించింది. రాజకీయ పక్షాలు సిపిఎం నాయకులు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ నాయకులు నూప భాస్కర్, కొర్సా రామకృష్ణ, కిషోర్, అలాగే న్యూడెమోక్రసీ నాయకులు చంద్రారెడ్డి (సాగర్) బృందం క్రాంతికి జోహార్లు అర్పించారు. దిశ పత్రిక రాష్ట్ర టీం సభ్యులు, ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు భారీ సంఖ్యలో హాజరై తమ ప్రియతమ మిత్రుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. చిన్నతనం నుంచే కమ్యూనిజం భావజాలంతో పెరిగిన క్రాంతి, తొలుత న్యూడెమోక్రసీలో, అనంతరం మావోయిస్టు పార్టీలో చేరి దండకారణ్యంలో సుదీర్ఘకాలం గెరిల్లా పోరాటం చేశారు. అనంతరం ప్రజాజీవనంలోకి వచ్చి జర్నలిజం వైపు మళ్లారు. ప్రస్తుతం 'దిశ' పత్రికలో పనిచేస్తూ ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, భవన నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేశారు. ఆదివాసీ జీవన విధానం యూట్యూబ్ ఛానల్ ద్వారా గిరిజనుల ఆచారాలను ప్రపంచానికి పరిచయం చేసిన పరిశోధనాత్మక హృదయం నేడు ఆగిపోయింది. కొండకోనల్లో తిరుగుతూ అడవి బిడ్డల సమస్యలపై ఆయన రాసిన కథనాలు ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయి. ఆయన మరణంతో ఆదివాసీలు ఒక బలమైన గొంతుకను కోల్పోయారు. క్రాంతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పలువురు వక్తలు పేర్కొన్నారు.

## యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు

### జిల్లాలో రూ 1.87 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా 168 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు




కొత్తగూడెం : లోకల్ గైడ్ :యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని తెలిపారు. అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ప్రారంభించాలన్నారు.ఏ, బి గ్రేడ్‌లకు మద్దతు ధరలు సన్న వడ్లకు అదనంగా రూ 500లుబోనస్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏ, బి గ్రేడ్‌లుగా ధాన్యాన్ని విభజించి మద్దతు ధరలు నిర్ణయించిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్‌కు రూ.2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధరలు లభిస్తాయని తెలిపారు. రైతులకు సౌకర్యాలు, పారదర్శక కొనుగోలు ప్రక్రియపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలకు ఎండబారకుండా టెంట్లు, షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేయాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. క్రాప్ బుకింగ్ ఆధారంగా టోకెన్లు జారీ చేసి రద్దీ నియంత్రించాలని ఆదేశించారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమ ధాన్యం రాకుండా చెక్‌పోస్టుల వద్ద నిఘా బలోపేతం చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని, ఓటీపీ ఆధారంగా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మాయిశ్చర్ మీటర్లు, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచి, మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలపై బ్యానర్లు ప్రదర్శించాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, పౌర సరఫరాల సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

బుధవారం - 01-ఏప్రిల్- 2026

# ‘స్పాట్’ పెట్టిందో సఫా..!




దాని పేరు స్పాట్.. బరువు దాదాపు ఒక జర్మన్ షెపర్డ్ కుక్కతో సమానం. అయితే ఇది కేవలం డాన్స్ వీడియోలతో వైరలైన రోబో శునకం కాదుసుమా.. ప్రస్తుతం ఇది అమెరికా, కెనడాలోని 60కి పైగా పోలీసు విభాగాలలో, అత్యంత ప్రమాదకరమైన మిషన్లలోకి దూసుకుపోతోంది. దీనిధర వింటే కళ్లు బైర్లు కమ్ముతాయి: ప్రాథమిక యూనిట్ ధర దాదాపు రూ.90 లక్షలు (100,000 డాలర్లు). అధునాతన అదనపు పరికరాలతో కలిపి ఇది రూ.2.2 కోట్లు (250,000 డాలర్లు) దాటిపోతుంది.

### ప్రాణాపాయ మిషన్లలోకి ప్రవేశం

అయిదేళ్ల క్రితం ఆవిష్కరించిన ఈ నాలుగు కాళ్ల రోబో, ఇప్పుడు పోలీసుల అత్యవసర ఆపరేషన్లలో కీలకంగా మారింది. మానవ ప్రాణాలను పణంగా పెట్టాల్సిన చోట, స్పాట్ ముందుంటుంది. ప్రమాదకరమైన వస్తువులను తనిఖీ చేయడానికి, సాయుధ గ్యాంగ్‌స్టర్‌ల మధ్య చిక్కుకున్న బందీల రక్షణలో, రసాయనాలు చిందటం లేదా ప్రమాదకరమైన ప్రదేశాల సర్వేల్లో దీని సేవలు అపారం. ఒక హెూస్టేజ్ రెస్క్యూ మిషన్ గురించి మసాచుసెట్స్ స్టేట్ పోలీస్‌కు చెందిన ట్రూపర్ జాన్ రగోసా చెబుతూ, ‘స్పాట్ ఒక ఆ దుండగుడిని ఎదుర్కొన్నప్పుడు, ’ఏంటీ కుక్క?’ అంటూ అవాక్కయ్యాడు’.. అని తెలిపారు.

### ‘స్పాట్’ ఏం చేయగలదంటే..



‘స్పాట్’ను ఒక టాబ్లెట్ కన్సోల్ ద్వారా నియంత్రించవచ్చు. ఈ రోబో సామర్థ్యాలు సంప్రదాయ చక్రాల రోబోల కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాయి. ఎగిరి దూకడం, మెట్లు ఎక్కడం, జారే ఉపరితలాలపై నడవడం. మల్టిపుల్ కెమెరాల నుండి లైవ్ వీడియో స్ట్రీమ్ పంపడం, ఆటోమేటిక్‌గా అడ్డంకులను గుర్తించి, దారి మళ్లడం లాంటి సవాళ్లను అవలీలగా ఎదుర్కొంటుంది. తాళం వేసిన తలుపులను కూడా తెరవగలుగుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,000 స్పాట్ రోబోలు పనిచేస్తుండగా, భద్రతా ఏజెన్సీల నుండి డిమాండ్ అనూహ్యంగా పెరిగిందని బోస్టన్ డైనమిక్స్ వైస్ ప్రెసిడెంట్ బ్రెండన్ షుల్మాన్ తెలిపారు.

### పోలీసు ప్రపంచానికి పెద్ద అండ

చివరికి, డ్యాన్స్ వీడియోలతో ప్రపంచాన్ని నవ్వించిన ఈ రోబో, ఇప్పుడు ఆధునిక పోలీసు వ్యవస్థ సంక్లిష్ట ప్రపంచంలోకి దూసుకుపోతూ, ఆవి ష్కరణకు, వివాదా నికి మధ్య నిలుస్తోంది. రూ.90 లక్షల ఈ ’రోబో డాగ్’ భవి ష్యత్తు పోలీసు ప్రపంచాన్ని పూర్తిగా మార్చబోతోందనేది మాత్రం నిస్సందేహం.

### అంతులేని ప్రశ్నలు.. ఆందోళనలు


స్పాట్ ప్రవేశంతో సాంకేతికత ఎంత ఆశ కలిగిస్తోందో, అంతకు మించిన ప్రశ్నలు, భయాలు రేకెత్తుతున్నాయి. ఇది కేవలం సాంకేతిక ఆవిష్కరణ మాత్రమే కాదు, పోలీసు వ్యవస్థలో ఒక కొత్త శకానికి సంకేతం. న్యూయార్క్ పోలీసులు 2021లో స్పాట్‌ను ఉపయోగించడంపై నిరసనలు వెల్లువెత్తాయి. దాని అధిక ధర, నిఘా పాత్రపై ప్రజలు ఆందోళన చెందారు. నిరసనల కారణంగా తాత్కాలికంగా ఆపినా, తర్వాత కొత్తగా రెండు యూనిట్లు కొనుగోలు చేశారు. టెక్సాస్ ఏ అండ్ ఎం ప్రొఫెసర్ రాబిన్ మర్ఫీ మాట్లాడుతూ.. స్పాట్ చురుకుదనం గొప్పదే అయినా, రోబోటిక్ సాధనాల వాడకం పెరిగితే పోలీసులు ప్రజల నుండి మరింత దూరం అవుతారన్నారు. యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ ప్రొఫెసర్ ర్యాన్ కాలో మాట్లాడుతూ.. ‘అధికారులు ప్రాణాలను పణంగా పెట్టకూడదు, కానీ మనం రోబోటిక్ పోలీసు రాజ్యంగా మారకూడదు’.. అని హెచ్చరించారు.

# చలికాలం మూడ్ భద్రం

## వింటర్ బ్లూస్

చలికాలం పని చేయబుద్ధి కాదు. హుషారుగా అనిపించదు. అదో వెలితిగా అనిపించే భావన. నిరాశ. ఆకలి లేకపోవడం. ఎండ, వెలుతురు లేక చిరాకు. ఇదంతా ఏదో మామూలు విషయం కాదని ‘సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్’ (శాడ్) అనే ఒక విధమైన డిప్రెషన్ అని మనస్తత్వ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం వస్తే మూడ్‌ను చెక్ చేసుకుంటూ జాగ్రత్తలు తీసుకోడవం చాలా అవసరం అంటున్నారు. అసలు ఈ ‘శాడ్’ ఏమిటి? ఉదయాన్నే సూర్యుడి ముఖం చూసి పనిలో పడితే అదోతృప్తి. సూర్యకిరణాలు ఒంటిని తాకితే లోలోపల ఉత్తేజం. కాసింత ఎండ పొడ తగిలితే మనసంతా ఉత్సాహం. కాని చలికాలంలో వణికించే చలి ఆ అవకాశాన్ని అరుదుగా ఇస్తుంది. పొద్దున లేవగానే మంచు స్వాగతం పలుకుతుంది. రోజంతా పలుచటి వెలుతురు తప్ప సూర్యుడు అందించే ఉత్తేజం మనకు చేరదు. దాంతో ఒళ్లంతా బద్ధకంగా, మనసంతా గజిబిజిగా అనిపిస్తుంది. ఇలాంటి స్థితిని ‘వింటర్ బ్లూస్’ అంటుంటారు. ఇంత వరకూ మామూలే. కాని కొందరికి ఈ సమయం చాలా నిరాశ, నిర్లిప్తతలు ఆవరిస్తాయి. ఏదో కోల్పోయినట్టు, అంతా ముగిసిపోయినట్టు అనిపిస్తుంది. కొందరికి ఆకలి మందగిస్తుంది. తెలియని డిప్రెషన్ కి కొందరు లోనవుతారు. దీన్నే ‘సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్’ (శాడ్) అంటున్నారు వైద్యులు. ఇలాంటి పరిస్థితిని గమనించుకుంటూ ఉండాలని హెచ్చరిస్తున్నారు.

### ఎండకు- మెదడుకు...



చలికాలం తొందరగా నిద్ర లేవాలనిపించదు. చలిలో లేచి ఏదైనా చేయాలనిపించదు. ఎనిమిది గంటలు దాటితే తప్ప సూర్యుడు తేటగా కనిపించదు. కాసింత వేడి ఒంటికి తగిలాక కొంచెం ఉత్సాహం వచ్చి పనులు మొదలుపెడతారు చాలామంది. ఇదంతా ఎందుకు? వాతావరణానికీ, మన మనసుకు మధ్య ఉండే సంబంధమే ఇందుకు కారణం అంటున్నారు మానసిక శాస్త్ర నిపుణులు. ‘సూర్యుడి వెలుగు కారణంగా మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. అవి మనలో ఉత్సాహాన్ని నింపుతాయి. చలికాలంలో ఆ చర్యలు జరగకపోవడం వల్ల నిస్సారంగా, బద్ధకంగా అనిపిస్తుంది’ అని వివరిస్తున్నారు.

### చలికాలమే మేలు అనుకుంటారా?

ఎండాకాలం తట్టుకోలేనంత వేడి ఉంటుంది. చలికాలం వస్తే బాగుండని ఆ వేడి తట్టుకోలేక కొందరు అనుకుంటారు. కానీ కొందరికి మాత్రం చలికాలం నచ్చదు. రోజంతా ఉత్సాహం లేని పనులు చేస్తూ, గంటల కొద్దీ ఒకేచోట గడుపుతూ ఉంటారు. ఈ సమయంలో ఒంట్లో సెరటోనిన్, మెలటోనిన్ రసాయనాలు విడుదల కాకపోవడమే ఇందుకు కారణమంటున్నారు వైద్యులు. సూర్యరశ్మి తక్కువగా ఉండటం కూడా దీనికి తోడై డిప్రెషన్ లోకి నెట్టేస్తుందని అంటున్నారు. అందుకే చలికాలం అనగానే కొందరిలో ఆనందం మాయమైపోతుంది. సంతోషం దూరమవుతుంది. ఏ పనీ చేసేందుకుఆసక్తిరాక మిన్నకుండి పోతుంటారు.

### దీన్ని గుర్తించేదెలా?

‘సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్’ అందరిలో ఉంటుందని చెప్పలేం. ఒకవేళ ఉన్నా, దాన్ని గుర్తించడం కష్టం. అత్యల్ప ఉష్ణోగ్రతలు కలిగిన దేశాల్లో చాలామంది దీని బారిన పడుతున్నారు. ఇటువంటి వారు తొందరగా డిప్రెషన్ లోకి వెళ్లిపోతున్నారు. తమకున్నది ‘సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్’ అన్న విషయం కూడా వారికి తెలియడం లేదు. కొందరు ఈ డిప్రెషన్ నుంచి బయట పడేందుకు అధికంగా తినడం, దురలవాట్లకు లోనవడం వంటివి చేస్తున్నారు. దీంతో ఆ ప్రభావం అంతా వారి ఆరోగ్యం మీద పడి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

### శాడ్ లక్షణాలు...

**రోజువారి పనుల్లో ఆసక్తి కోల్పోవడం**

**నిరాశ`ఏకాగ్రత కోల్పోవడం**

**ఒంటరితనం, ఏకాంతం ఇష్టపడటం**

**నిద్రలేమి, అలసట (లేదా) అధిక నిద్ర, అధిక తిండి**

**నలుగురిలో కలవకపోవడం**

### ఏమిటి పరిష్కారం?

చలికాలంలో రోజూ పొద్దున్నే లేచి వ్యాయామం, యోగా చేయడం ఉత్తమమైన మార్గం. దీని వల్ల శరీరానికి ఉల్లాసంగా అనిపించడంతోపాటు మానసికంగా ఏదో ఒక పని చేయాలన్న సంసిద్ధత ఏర్పడుతుంది. ఎక్కువసేపు ఒకే చోట కూర్చుని పనిచేయకుండా రకరకాల పనులపై దృష్టి నిలపడం మరో పరిష్కారం. డిప్రెషన్ భావన వచ్చినప్పుడు ఆత్మీయులతో మాట్లాడటం, సంగీతం వినడం, డ్యాన్స్ చేయడం వంటివి మనసును తేలికపరుస్తాయని అంటున్నారు. చలికాలాన్ని ప్రకృతి సహజమైన విషయంగా భావించి, మనసు దృఢ పరుచుకుంటే మానసికంగా బలవంతులు అవుతారని వైద్యులు సూచిస్తున్నారు.

# గూగుల్ ప్లేలో బెస్ట్ యాప్‌లు ఇవే..

టెక్నాలజీ పెరిగి స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చాక అన్నీ సులభమైపోయాయి. ప్రతి అంశానికీ, పనికీ పదుల సంఖ్యలో మొబైల్ యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి.. వస్తున్నాయి. ఇలా వేలకొద్దీ యాప్‌లు ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు సేవలు అందిస్తున్నాయి. ఈ క్రమంలో ఆండ్రాయిడ్ యాప్ స్టోర్ అయిన గూగుల్ ప్లే 2025 ఏడాదికిగానూ ఉత్తమ యాప్‌లను ప్రకటించింది. గూగుల్ ప్లే యాప్ స్టోర్‌లో 2025లో అందుబాటులో ఉన్న యాప్‌లలో గేమ్స్, పర్సనల్ గ్రోత్, ఎవ్రీడే ఎషన్షియల్.. ఇలా ఒక్కో అంశానికీ కొన్ని ఉత్తమ యాప్‌లను పేర్కొంటూ జాబితాను విడుదల చేసింది. వీటిలో ఏఐ అనుసంధానిత యాప్‌లదే పైచేయి. ఉదాహరణకు ఓవరాల్ బెస్ట్ యాప్‌గా జొమాటోకు చెందిన సోషల్ యుటిలిటీ యాప్ ‘డిస్ట్రిక్ట్’ నిలిచింది. ఇది ఏఐని వినియోగించి వినియోగదారుల అభిరుచులను విశ్లేషించి డైనింగ్‌తో పాటు ఈవెంట్లు, సినిమా టికెట్ల బుకింగ్ వంటి సోషల్ యుటిలిటీ సేవలు రియల్ టైమ్ సమాచారంతో అందిస్తోంది. ఇక పర్సనల్ గ్రోత్ విభాగంలో ‘ఇన్‌వీడియో ఏఐ’ అత్యుత్తమ యాప్‌గా నిలిచింది. దీంతో టెక్స్ట్ రూపంలో ప్రాంప్ట్ ఇచ్చి నేరుగా మంచి మంచి వీడియోలు రూపొందించవచ్చు. బెస్ట్ హిడెన్ జెమ్‌గా టూన్‌సూత్ర అనే యాప్‌ను గూగుల్ ప్లే పేర్కొంది. ఇది ఏఐ-ఆధారిత సినిమాటిక్ మోడ్ ను ఉపయోగించి భారతీయ ప్రసిద్ధ కథలను డిజిటల్ ఎక్స్‌పీరియన్స్‌తో ఆసక్తికరంగా మారుస్తుంది. ఫోటో ఎడిటింగ్, నోట్స్ రూపొందించడం వంటి వాటిలో సాయమందించే గుడ్ నోట్స్, లుమినార్ యాప్‌లు ఉత్పాదకత విభాగంలో ఉత్తమంగా నిలిచాయి. ఇవి ఏఐ ఫీచర్లతో ఫొటో ఎడిటింగ్, నోట్స్ టేకింగ్?ను సులభతరం చేస్తున్నాయి. వ్యక్తగత ఆరోగ్య సంరక్షణ, జీవనశైలికి సంబంధించిన అంశాల్లోనూ కొన్ని యాప్‌లు ఏఐ వినియోగాన్ని విస్తరిస్తున్నాయి. అలాంటివాటిలో ఉత్తమమైనవే డైలీప్లానర్, స్లీపిసోల్‌బయో యాప్‌లు. ఇక గేమింగ్ విషయానికి వస్తే లెక్కలేనన్నీ ఆండ్రాయిడ్ యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిలో ఏఐ ఫీచర్లతో లోకల్ ఫ్లేవర్ జోడించిన యాప్‌లకు మంచి ఆదరణ ఉంటోంది. అలాంటి యాప్‌లే కుకీరన్ ఇండియా, కమలా, రియల్ క్రికెట్ స్వాప్ వంటివి. గూగుల్ కొత్తగా టాప్ ట్రెండింగ్ కేటగిరీని కూడా ప్రవేశపెట్టింది. ఇందులో ఇన్‌స్టామార్ట్, సీఖో, అడోబ్ ఫైర్ ఫ్లై వంటి యాప్‌లు బెస్ట్‌గా నిలిచాయి. ఆవిష్కరణ, నాణ్యత, యూజర్ ఇంపాక్ట్, సాంస్కృతిక ఔచిత్యం, ఏఐ-ఆధారిత ఎక్స్‌పీరియన్స్ ఆధారంగా ఈ బెస్ట్ యాప్‌లను గూగుల్ ప్లే ఎంపిక చేసింది. రోజువారీ ఉపయోగం, స్థానికతను జోడించడం, వివిధ రకాల ఫోన్లు, డివైజ్‌లలో వినియోగించగల వెసులుబాటు ఉన్న యాప్‌లను హైలైట్ చేసింది. వాస్తవానికి, 69 శాతం మంది భారతీయ యూజర్లు ఏఐతో తమ మొదటి ఎక్స్‌పీరియన్స్ ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారానే పొందుతున్నారని గూగుల్ తన బ్లాగ్‌లో పేర్కొంది.




# డేటా సెంటర్ల ఏర్పాటులో సవాళ్లు.. భారత్ ఏం చేయాలంటే..

సముద్ర గర్భంలో కేబుళ్ల ద్వారా నిమిషాల వ్యవధిలో పెద్దమొత్తంలో సమాచారాన్ని ప్రపంచం నలుమూలలా చేరవేసే శక్తిమంతమైన కేంద్రాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అవును.. అవే డేటా సెంటర్లు. డేటా సెంటర్లు డిజిటల్ స్టోరేజ్ కోసం ప్రాసెసింగ్ హౌస్‌లుగా పని చేస్తాయి. మనం ఆన్‌లైన్‌లో చేసే ప్రతి పనికి (ఉదాహరణకు, గూగుల్‌లో శోధించడం, యూట్యూబ్ వీడియో చూడటం, జీమెయిల్ పంపడం, ఫొటోను క్లౌడ్‌లో సేవ్ చేయడం లేదా ఆన్‌లైన్ గేమ్ ఆడటం) మూల కారణం డేటా సెంటర్లే. ఈ విభాగంలో టెక్నాలజీ దిగ్గజాలైన గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్.. వంటి అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు తమ దృష్టిని భారత్‌పై కేంద్రీకరించాయి. భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి దేశంలో డేటా సెంటర్ల నిర్మాణానికి సిద్ధమవుతున్నాయి. ఇదొకవైపు డిజిటల్ ఇండియాకు శుభపరిణామం అయినప్పటికీ, మరోవైపు దేశ ఇంధన భవిష్యత్తుకు పెద్ద సవాలుగా పరిణమిస్తుందనే వాదనలున్నాయి.

### భారత్ ఎందుకు?

భారత్‌లో డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇండియా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మార్కెట్‌గా ఉంది. కోట్లాది మంది ఇంటర్నెట్ యూజర్లు, పెరుగుతున్న 5జీ విస్తరణ, యూపీఐ లావాదేవీలు, ఓటీటీ వినియోగం విపరీతంగా పెరిగింది. ఈ భారీ డేటా డిమాండ్‌ను తీర్చాలంటే వినియోగదారులకు తక్కువ లేటెన్సీ అంటే వేగవంతమైన సేవలు కల్పించాలంటే డేటా సర్వర్లు భౌగోళికంగా వారికి చేరువలో ఉండాలి. భారత ప్రభుత్వ చట్టాల ప్రకారం దేశానికి సంబంధించిన సున్నిత డేటాను దేశ సరిహద్దుల్లోనే నిల్వ చేయాలని అంతర్జాతీయ కంపెనీలకు నిర్దేశిస్తున్నాయి. ఇది ఆయా కంపెనీలకు దేశంలోనే డేటా సెంటర్లను స్థాపించేందుకు సిద్ధపడేలా చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, సులభతరమైన అనుమతులు కల్పిస్తున్నాయి. భారత్‌లో నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల లభ్యత ఇందుకు సానుకూల అంశంగా ఉంది.

### డేటా సెంటర్లకు ఎంత విద్యుత్ కావాలంటే..

డేటా సెంటర్లకు తరచుగా భారీగా విద్యుత్ అవసరం అవుతుంది. దీనికి కారణం వాటిలో నిరంతరం 24/7 పనిచేసే వేలాది సర్వర్లు (కంప్యూటర్లు) ఉంటాయి. డేటాను ప్రాసెస్ చేయడం, నిల్వ చేయడం, బదిలీ చేయడం వంటి నిరంతర కార్యకలాపాల కోసం ప్రతి సర్వర్‌కు గణనీయమైన విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రక్రియలో సర్వర్లన్నీ అధిక మొత్తంలో ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తాయి. వేడి పెరిగితే సర్వర్లు దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి, సర్వర్లను సరైన ఉష్ణోగ్రత వద్ద ఉంచడానికి భారీ స్థాయిలో కూలింగ్ వ్యవస్థలు పనిచేయాలి. నివేదికల ప్రకారం, ఒక డేటా సెంటర్‌లోని మొత్తం విద్యుత్ వినియోగంలో సుమారు 40% వరకు కేవలం కూలింగ్ కోసమే ఖర్చు అవుతుంది.

### ఉష్ణోగ్రత నియంత్రణ ఎలా?

సర్వర్లలో ఉత్పత్తి అయ్యే అధిక వేడిని తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. కంప్యూటర్ రూమ్ ఎయిర్ కండిషనింగ్/హ్యాండ్లర్ యూనిట్లను ఉపయోగించి సర్వర్ల చుట్టూ ఉన్న గాలిని చల్లబరుస్తారు. ఇది అత్యంత సాధారణ పద్ధతి. నీటిని ఆవిరి చేసి దాని ద్వారా ఉత్పత్తయ్యే చల్లదనాన్ని ఉపయోగించి వేడి గాలిని చల్లబరచడం ఇంకోపద్ధతి. వేడి వాతావరణం ఉన్న భారత్ వంటి దేశాలకు ఇది మెరుగైన మార్గం అవుతుంది. లిక్విడ్ కూలింగ్ అనేది ఆధునిక పద్ధతి. సర్వర్ చిప్‌లకు నేరుగా ప్రత్యేకమైన ద్రవాలను పంపడం ద్వారా వేడిని తొలగిస్తారు. దీనివల్ల విద్యుత్ వినియోగం తగ్గుతుంది. చాలా కంపెనీలు డేటా సెంటర్ల నుంచి వచ్చే వేడి నీటిని సమీపంలోని పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తున్నారు.

### ఇంధన సవాళ్లు..

భారతదేశం 2070 నాటికి ‘నికర-శూన్య కర్బన ఉద్గారాల’ లక్ష్యాన్ని సాధించాలని, 2030 నాటికి స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో 50% పునరుత్పాదక వనరుల నుంచి దీన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో ప్రస్తుతం అధిక విద్యుత్ ఉత్పత్తికి ప్రధాన ఆధారం థర్మల్ విద్యుత్ (బొగ్గు). డేటా సెంటర్ల కోసం విపరీతంగా పెరిగే విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వం మళ్లీ థర్మల్ విద్యుత్‌పై ఆధారపడాల్సి వస్తే అది మన పునరుత్పాదక లక్ష్యాలను దెబ్బతీస్తుంది. కార్బన్ ఉద్గారాలు పెరిగి పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

### భారత్ ఎంచుకోవాల్సిన పంథా..

ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడానికి భారతదేశం ఒక సమగ్రమైన, పర్యావరణ అనుకూల విధానాన్ని అనుసరించాలి. భారత ప్రభుత్వం ‘గ్రీన్ డేటా సెంటర్’ విధానాన్ని ప్రవేశపెట్టాలి. డేటా సెంటర్ ఆపరేటర్లు తమకు అవసరమైన విద్యుత్‌లో కనీసం 60% పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి పొందాలని (ఉదాహరణకు, సోలార్ లేదా విండ్ పవర్ ప్లాంట్‌లతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్) తప్పనిసరి చేయాలి. విద్యుత్ వినియోగ సమర్థత వంటి పారామితుల ఆధారంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. లిక్విడ్ కూలింగ్, నేచురల్ ఎయిర్ కూలింగ్ (చల్లని ప్రాంతాల్లో) వంటి అత్యంత సమర్ధవంతమైన కూలింగ్ సాంకేతికతలను ఉపయోగించే డేటా సెంటర్లకు అధిక రాయితీలు ఇవ్వాలి. విద్యుత్‌ను వృథా చేసే వ్యవస్థలకు బదులుగా ఆధునిక, పర్యావరణ అనుకూల యంత్రాలను ఉపయోగిస్తే కొన్ని రాయితీలు పరిశీలించవచ్చు. సౌర, పవన విద్యుత్ నిరంతరంగా లభించదు. కాబట్టి, ఈ విద్యుత్‌ను నిల్వ చేయడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి సాంకేతికతలపై పెట్టుబడులు పెంచాలి. ఇది డేటా సెంటర్లకు నిరంతరాయంగా పునరుత్పాదక విద్యుత్తును సరఫరా చేయడానికి దోహదపడుతుంది.



